జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | బుధవారం 29 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మొంథా' తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంకండి

- డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి,ఇతర శాఖల అధికారులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్ష



**కోనసీమ**

తుఫాన్లు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సహజ సిద్ధంగా సంభవిస్తాయని వాటి వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలకు తావు లేకుండా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించాలని కోనసీమ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో మొంథా తుఫాన్ తీవ్రత, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల నిర్వహణ, రోడ్లు రాక పోకలు, విద్యుత్ సరఫరా అంశాలపై ప్రత్యేక అధికారి విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన - మిగతా3లో



## ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా పాకిస్థాన్‌లోని లాహొర్

- నగరంలో 329గా నమోదైన ప్రమాదకర ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో కరాచీ
- పంజాబ్ ప్రావిన్స్ వ్యాప్తంగా నెలకొన్న ప్రజారోగ్య సంక్షోభం
- తీవ్ర ఆరోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్న నిపుణులు
- ఇళ్లకే పరిమితం కావాలని ప్రజలకు అధికారుల సూచన

# మొంథా అలజడి



- సముద్రంలో ఎగిసిపడుతున్న అలలు
- పలుచోట్ల నీట మునిగిన పొలాలు, నేరకొరిగిన చెట్లు
- ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం
- రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం సమీక్ష

**అమరావతి**

మొంథా తుఫాను కారణంగా రాష్ట్రం వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాటా చోట్ల పొలాలు నీటమునిగాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. రవాణాకు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు స్పందించి లైన్ క్లియర్ చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం - మిగతా3లో



## తీరానికి చేరువవుతున్న మొంథా.. భారత రైల్వే శాఖ అప్రమత్తం

- తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలి
- తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

# సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు



- రైతుల వద్ద నుండి ప్రత్తి కొనుగోలు చేయవలసినదిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ
- రాష్ట్రంలో ఈ ఏడాది 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా
- కేంద్ర ప్రభుత్వం ప్రత్తికి క్వింటాలుకు రూ. 8,110 కనీస మద్దతు ధర అందించేలా రాష్ట్ర వ్యాప్తంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా 30 ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**అమరావతి**

ప్రస్తుతం నెలకొన్న మొంథా తుఫాను తీవ్రత నేపధ్యంలో, రైతుల శ్రేయస్సు దష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలు ఈనెల 29 బుధవారం అనగా రేపటి నుండి ప్రారంభించి, రైతుల వద్ద నుండి ప్రత్తి కొనుగోలు చేయవలసినదిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేయబడింది. కేంద్ర ప్రభుత్వం ప్రత్తికి క్వింటాలుకు రూ. 8,110 కనీస మద్దతు ధర అందించేలా - మిగతా3లో



## ప్రతీ ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం

- ఇక జీవిక పథకం కింద ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు
- గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నాయకత్వం వహించే మహిళల కోసం జీవిక అనే పథకం అమలు
- దినికింద పని చేసేవారిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు

## వార్డెన్లు రాత్రిపూట హాస్టల్ విద్యార్థులతో కలిసి నిద్రించాలి

తుఫాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఎస్. సవిత



**అమరావతి**

మొంథా తుఫాన్ నుంచి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ఆదేశించారు. తుఫాన్ తీవ్రంగా ఉండే ప్రాంతాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలతతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో బీసీ హాస్టళ్ల విద్యార్థుల రక్షణకు తీసుకున్న చర్యల గురించి జిల్లాల వారీగా మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. పలువురు డీబీసీడబ్ల్యూవోలతోనూ మంత్రి స్వయంగా ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత సవిత మాట్లాడుతూ, వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండడడంతో పాటు రాత్రి సమయంలో విద్యార్థులతో కలిసి నిద్రపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందివ్వాలన్నారు. బయట ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతించొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గి పెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా - మిగతా3లో




## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- 8వ కేంద్ర వేతన సంఘం విధివిధానాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు
- నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ
- దేశ ఆర్థిక పరిస్థితి, రాష్ట్రాలపై ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోనున్న సంఘం
- సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం
- 2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం

## ఏపీ ఎస్పీడీసీఎల్ ,చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు

**అక్టోబర్ 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** మొంథా తుఫాన్ సందర్భంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాను పరిశీలించుటలో భాగంగా తిరుపతి పర్యటన అనంతరం మంగళవారం నెల్లూరులో ఏపీ ఎస్పీడీసీఎల్ ,చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూము సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం తొమ్మిది జిల్లాలు ఉన్నాయని తీర ప్రాంతా జిల్లాలైన తిరుపతి ,నెల్లూరు జిల్లాలో నేడు పర్యటించడం జరిగిందన్నారు. నెల్లూరులో నేటి ఉదయం నుంచి ఇప్పటివరకు నాలుగు సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది అని తెలిపారు. తుఫాన్ వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా ప్రతి జిల్లాలలో చీఫ్ ఇంజనీర్లు క్యాడర్లో ఉన్న వ్యక్తులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగింది అన్నారు. అన్ని సబ్ స్టేషన్లలో ఆసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు నమోదు కాలేదని, ఈరోజు మధ్యాహ్నం నుంచి రేపటి వరకు చాలా క్రూషియల్ పీరియడ్ అయినందున విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడైనను విద్యుత్ అంతరాయం జరిగినట్లయితే వెంటనే పునరుద్ధరించే విధంగా విధంగా అవసరమైన సిబ్బందిని మరియు పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. విద్యుత్ శాఖ జిల్లా పరిపాలన అధికారులతో సమన్వయపరచుకొని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమై నెల్లూరు జిల్లా ప్రత్యేక అధికారి యువరాజ్ మరియు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో ప్రత్యేకంగా చర్చించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు సలహాలు అందజేశారు.



# తుఫాన్ ప్రభావితులకు సురక్షిత ఆశ్రయం

77 పునరావాస కేంద్రాలలో 3,977 మందికి సురక్షిత ఆశ్రయం

ముందుగానే రేషన్ పంపిణీ.. తెల్ల రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అక్టోబర్ 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** 'మొంతా' తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంత వాసులకు ఇబ్బందులు లేకుండా ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 77 పునరావాస కేంద్రాలలో మొత్తం 3,977 మందికి సురక్షితంగా ఆశ్రయం కల్పించామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నాలుగు డివిజన్ల వారిగా చూస్తే..నెల్లూరు డివిజన్లో33 కేంద్రాలలో 1,660 మంది, కావలి డివిజన్లో 28 కేంద్రాలలో 1,394 మంది, కందుకూరు డివిజన్లో 11 కేంద్రాలలో 748 మంది, ఆత్మకూరు డివిజన్లో 5 కేంద్రాలలో 175 మంది.. 77 పునరావాస కేంద్రాలలో మొత్తం 3,977 మందికి సురక్షితంగా ఆశ్రయం కల్పించామన్నారు. ప్రతి పునరావాస కేంద్రంలో తాగునీరు, మంచి ఆహారం, చిన్న పిల్లలకు పాలు, వైద్య సేవలు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ముందుగానే రేషన్ పంపిణీ : 'మొంతా' తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తెల్లరేషన్ కార్డుదారులకు ఇచ్చే బియ్యం, తదితరాలను (మంగళవారం) నుండి పంపిణీ చేస్తున్నట్లు జేసి వెంకటేశ్వర్లు మంగళవారం. ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు నమోదవుతున్నందున ప్రజలు అప్రమత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. మంగళవారం నెల్లూరు లోని పలు వర్ష ప్రభావిత ప్రాంతాలను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, మున్సిపల్ కమిషనర్ నందన్ లతో కలసి పరిశీలించారు. తోలుత నెల్లూరు రూరల్ బుజ బుజ నెల్లూరులోని నేషనల్ హైవే పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కొండ్లపూడి లోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అందులో ఆశ్రయం పొందుతున్న వారిని పలకరించి అందుతున్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు. చిన్నారులతో కలసిపోయి వారి చదువుల గురించి తెలుసుకుంటూ, వారి తరగతి పుస్తకాలను అందించి చదివించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షపు నీరు ఎక్కడా నిలవకుండా కాలువలు ద్వారా సజావుగా వెళ్లేందుకు మున్సిపల్ అధికారులు నిరంతరం చర్యలు తీసుకున్నారన్నారు. గతంలో మాదిరి కాకుండా రోడ్ల పై నీరు



నిల్వ లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడంతో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. పునరావస కేంద్రాల్లో మంచి రుచికరమైన వేడి వేడి భోజనాన్ని అందించాలని, నిరంతర మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. చిన్నారులకు పాలు అందివ్వాలని సూచించారు. పునరావాసవ కేంద్రాల్లో పారిశుద్ధ్య విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రంలో అందించే భోజనాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వారికి వడ్డించడంతో పాటు వారిరువురు అక్కడే భోంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అనూష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలలో తిరుగుబాటు మొదలవక ముందే మేల్కొనాలి

మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు!

**జి.కొండూరు:(అక్టోబర్ 28 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ..ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఓవైపు పాలన యంత్రాంగం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఉంటే మేమేమి తీసిపోము అన్నట్లు అధికార యంత్రాంగం పరిస్థితి ఉంది. ఈ పరిణామాలు చూస్తుంటే ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా రెండు వ్యవస్థలు ప్రయాణం చేస్తున్నట్టుంది. ఇదేవిధంగా కొనసాగితే ప్రజలు తిరుగుబాటు జెండా పట్టుకునే పరిస్థితులు ఎంతో దూరంలో లేవనే సూచనలు కనబడుతున్నాయి. ఓటు బ్యాంకు రాజకీయాలు, కులాల వారీగా విభజన రాజకీయాలు ఉధృతమైన ఈ తరుణంలో అధికార యంత్రాంగం వ్యవహారాలు ముదిరిపోతున్నాయి. ప్రజాస్వామ్యంలో బలమైన పునాదులుగా ఉండాల్సిన అధికార, పాలనా వ్యవస్థలు ఏకమై ప్రజల నెత్తిన శఠగోపం పెడుతున్నాయి. ఈ విపరీత ధోరణికి అడ్డుకట్ట వేయాల్సిన ఆవశ్యకత ప్రస్తుత తరుణమైంది. లేకపోతే ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడే అవకాశం ఉందని,ఇటీవల కాలంలో జరుగుతున్న సంఘటనలు పరిశీలిస్తే... విశాఖ జిల్లాలో ఇద్దరు అధికారులు వ్యవహరించిన తీరుపై సామాజిక మాధ్యమాలలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయన్నారు. అలాగే ప్రస్తుత సీఎంఓలో ఓ అధికారి పాత్ర భూముల కుంభకోణంలో ఆరోపణలు వినిపిస్తున్న ఓ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహారాలు తెరపైకి వచ్చాయని,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నిజానిజాలు నిగ్గు తేల్చాలి. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలియ చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది. ఇరువురు అధికారుల ఆకస్మిక బదిలీలతో సరిపెట్టకుండా అసైన్డ్ భూముల వ్యవహారంలో లోతుపాతులను వెలికి తీయాలన్నారు.నిజ నిర్ధారణ కమిటీలు లాంటివి నియమించి అందులో సీనియర్ అధికారులతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు సముచిత స్థానం కల్పించాలి. కొందరు అధికార యంత్రాంగం చేస్తున్న పనులకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టాల్సిన పరిస్థితులు మరిన్ని ఎదురు కాక తప్పదు. ఎందుకంటే రెండు రోజుల క్రితం కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన రవాణా శాఖ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇలాంటి సంఘటనలు వరుసగా పునరావృతం అయితే ప్రజల నుంచి వివిధ రూపాలలో తిరుగుబాట్లు వచ్చే ప్రమాదం ఉంది. ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం పారదర్శకత పాటించి పైన చెప్పిన విధంగా నిజనిర్ధారణ కమిటీలు వేస్తే హర్షాతిరేకాలు వ్యక్తమవుతాయని.



..ప్రజా ప్రభుత్వాలుగా పది కాలాలపాటు కొనసాగు తాయని,అలా కాకుండా జరిగిన సంఘటనలపై "మమ" అనిపిస్తే ప్రభుత్వాలకు ప్రజలు "మమ" అనిపిస్తారని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు తెలిపారు.

# ఉద్యాన పంటలపై అవగాహన

**రామాపురం అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** మండలంలోని నల్లగుట్ట పల్లి, సుద్ద మల్ల గ్రామాలలో ముంతా తుఫాను నేపథ్యంలో కురుస్తున్న వర్షాల వలన ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు ఉద్యాన శాఖ అధికారి పి సింధూరి వివరించారు. కూరగాయ పంటలైన టమాటా వంగలలో అధిక వర్షాల వలన మొక్క ఎదుగుదల తగ్గుతుంది పూతరాలడం, ఎండు తెగులు, బ్యాక్టీరియా మచ్చ తెగులు మరియు కాయకుళ్ళు ఆశించే ప్రమాదం ఉంది దీని నివారణకు రైతులు పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత వరకు త్వరగా బయటకు పంపాలి. వర్షాలు ఆగిన వెంటనే మూడు పంతొమ్మిదులు లేదా 13 0 45 లేదా యూరియా వంటి పోషకాలను పిచికారి చేసుకోవాలి. అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాలను కూడా పిచికారి చేసుకోవాలి. వర్షాలు ఆగిన వెంటనే అంతర్సిధ్యం చేసుకోవడంతో పాటు నేర త్వరగా ఆరేటట్టు చూసుకోవాలి. మొక్కలకు ఊతమివ్వడం పందిళ్ళపై తీగజాతి కూరగాయలను సాగువలన రైతులు నష్టాన్ని తగ్గించుకోవచ్చు. బ్యాక్టీరియా మచ్చ తెగులు నివారణకు కాపర్ ఆఫ్ సి క్లోరైడ్ మూడు గ్రాములు లీటర్ నీటికి మరియు ప్లాంటమైసిన్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు కార్బన్డిజం లేదా మ్యాన్కు జబ్ 2.5 గ్రామ్స్ ఫర్ లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలి అని రైతులకు తేలిపారు. ఫోటో రైట్ అప్: ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన వ్యవసాయ అధికారి చందూరి.




## సాధన విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి


**ఎస్ జి ఎఫ్ అండర్ 14 క్రికెట్ పోటీలలో బ్యాటర్ గా రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయినా ముల్ల అక్రమ్**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్రంలోని సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముల్ల అక్రమ్ 69వ స్కూల్ గేమ్స్ ఫౌండేషన్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 క్రికెట్ పోటీలలో బ్యాటర్ గా ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగినది . పెరవలి గ్రామానికి చెందిన ఒక సాధారణ గ్రానైట్ వర్కర్ ముళ్ళ అనీఫ్ కుమారుడు ముల్ల అక్రమ్ సెలెక్ట్ అయినట్లు సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు అలాగే ఆ క్రీడాకారుని ఉద్దేశించి విద్యార్థిని విద్యార్థులకు మన పాఠశాలలో చదువులో మాత్రమే కాదు క్రీడల్లో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి గత నెలలో జాతీయ స్థాయి రూప్ స్కిప్పింగ్ సెలెక్ట్ కావడం జరిగింది అలాగే ఈ నెలలో అండర్ 14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు కూడా సెలెక్ట్ కావడం జరిగింది అని విద్యార్థిని విద్యార్థులను కు తెలియజేసి ఈ క్రీడాకారులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## మాలేపాటి చైతన్య అన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన...

ఓబులాపురం దేవానంద్ రెడ్డి.




**వరికుంటపాడు అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** మన ప్రియతమ నాయకులు ఉదయగిరి శాసనసభ్యులు గౌరవనీయులు కాకర్ల సురేష్ అన్నగారి, వెంట ఉంటూ రాజకీయ సలహాదారులుగా, మన శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నగారి, అధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీని, బలోపేతం చెయ్యటానికి నిరంతరం కృషి చేస్తున్న, మన గౌరవ.. "మాలేపాటి చైతన్య" అన్న గారికి జన్మదిన శుభకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఓబులాపురం దేవానంద్ రెడ్డి.

## పునరావాస కేంద్రాల్లో ప్రజలతో భోజనం చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కలిసి పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన ప్రజలను పలకరించి వారికి అందుతున్న సౌకర్యాలు, ఆహార వసతి, వైద్య సేవలను సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలకు అండగా ఉందని, ఎవరికీ ఇబ్బంది కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాజంపేట నియోజకవర్గ వరద ప్రాంతాలలో పర్యటించి

చెయ్యరు నది పలు చెరువులను పొంగిపొర్లుతున్న వాగులు వంకలను పరిశీలించిన

రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం అలుగు పారుతున్న మందపల్లి పెద్దచెరువును పరిశీలించిన నీటి ప్రవాహ సమయంలో ఎవరు నీటిలోకి దిగవద్దని గ్రామస్తులకు తెలియజేసిన నదీ పరివాహక ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించిన రాజంపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించి వర్షం కురుస్తున్న సమయంలో బయటకు రావద్దని ప్రజలకు సూచించడం పులపుత్తూరు శివాలయం నందు చెయ్యేరు నది ఉధృతిని పరిశీలించిన వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జోరు వానలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ కూటమి ప్రభుత్వ నాయకులు కూడా అందుబాటులో ఉంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని వర్షంలో పశువుల కాపరులు పలు జాగ్రత్తలు పాటించి జాగ్రత్తగా ఉండాలని తెలియజేసినారు.

## భారీ భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాహసీల్దార్ వెంకటేశ్వర్లు



**రామాపురం అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** తుఫాన్ ప్రభావంతో మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ వర్షం వస్తున్న సమయంలో కరెంటు స్తంభాలను తాకరాదనీ చెట్ల కింద నిలబడరాదనీ పిల్లలు బయటికి పంపరాదనీ అనవసరంగా ప్రజలు బయటికి రాకూడదనీ ఈ విషయాన్ని ఆయా గ్రామాల వీఆర్వోలు సిబ్బంది ప్రజలకు తెలియజేయాలని మండల అధికారులను ఆదేశించారు. ప్రజలకు అన్నీ డిపార్ట్మెంట్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఫోటో రైట్ అప్: తహశీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటేసులు.

# తుఫాను బాధితులకు
## కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది....







– పార్లపల్లి వరద బాధిత పునరావాస కేంద్రంలో బాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ..

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా ఉంటుందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తెలిపారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుఫాను బాధితుల పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న పార్లపల్లి కి చెందిన 120 మందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. వారి యోగా క్షేమాలు తెలుసుకున్నారు. ఆహార పొట్లాలు, మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. విడవలూరు మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 7 పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న వారికి అందిస్తున్న సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి, భోజనం తదితర ఏర్పాట్లలో ఏ లోటు రాకుండా చూసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వరద బాధితులు తలదాచుకుంటున్న పునరావాస కేంద్ర పరిసరాలలో పరిశు భ్రత పాటించాలని, అలాగే వారికి ఏ విధమైన ఆరోగ్య సమస్యలు తలెత్తినా డాక్టర్లు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, విద్యుత్ మరియు ఆరోగ్య శాఖ అధికారులతో పాటు టిడిపి మండల అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, పాశం శ్రీహరి రెడ్డి స్థానిక నాయకులు ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

– ప్రొద్దుటూర్ రూరల్ సిఐ.

**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** తుఫాన్ ప్రభావంతో ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ పరిధిలో భారీ వర్షాలు, బలమైన గాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల ఘటనలో విద్యుత్ షాక్ కారణంగా ప్రొద్దుటూర్ రూరల్ పీఎస్ పరిధిలో చౌడూరు గ్రామం లో ఒక మహిళ మరణించినందున, ప్రజలు విద్యుత్ సంబంధిత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ఇళ్లలోని విద్యుత్ వైర్లు, కనెక్షన్లు, పరికరాలను సరిచూడాలి మరియు తడిగా ఉన్న స్తంభాలు, వైర్లు, కనెక్షన్ పాయింట్లను తాకరాదు. సందేహాస్పద విద్యుత్ లైన్లను వెంటనే ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు తెలియజేయాలి. పాత మరియు పాడుబడిన భవనాలలో నివసిస్తున్న వారు భద్రత కోసం తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలి. వర్ష సమయంలో రాత్రి ప్రయాణాలు చేయడం మానుకోవాలిబీ ముఖ్యంగా నీరు నిలిచిన ప్రాంతాలు, వంతెనలు, అలాగే లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రత్తగా ఉండాలి. అత్యవసరం కాకపోతే బయటకు వెళ్లకుండా ఉండటం మంచిది. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని



సూచించారు. ప్రమాదకరమైన విద్యుత్ లైన్లు లేదా పాడుబడిన భవనాల గురించి గమనించిన వెంటనే 112 నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అని ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణ్ గారు తెలిపారు.

# తుఫాన్ తెచ్చిన కష్టాల మధ్య ప్రజల మనసులను గెలుచుకున్న మర్రిపాడు మండల అధికారులు...







తుఫాన్ సమయంలో రాత్రింబగళ్లు ప్రజలకోసం అహర్నిశలు కృషి..

**మర్రిపాడు,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** మోంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా అంతటా వర్షాలు ముంచెత్తుతున్న వేళ, మర్రిపాడు మండలంలోని పోలీస్, రెవెన్యూ, మండల అభివృద్ధి, విద్యుత్ శాఖ అధికారులు తమ అంకితభావంతో సేవలందిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు.తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు భార్య, పిల్లలను కూడా పట్టించుకోకుండా రాత్రింబగళ్లు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారు. వర్షం, గాలి, చీకటిని లెక్క చేయకుండా ప్రతి గ్రామాన్ని పర్యవేక్షిస్తూ పరిస్థితిని అదుపులో ఉంచుతున్నారు.మండల తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్, శ్రీనివాసరావు తుఫాన్ పరిస్థితుల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఎప్పుడు వర్షం తగ్గినా, పెరిగినా వెంటనే స్పందిస్తూ, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రజలకు జాగ్రత్త సూచనలు అందిస్తున్నారు.ప్రజల భద్రత కోసం చెరువులు, వాగులు, రోడ్ల పరిస్థితులను పరిశీలిస్తూ, అత్యవసర సమయాల్లో సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.మండల ప్రజలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి నిబద్ధత గల అధికారులు మన మండలంలో ఉండటం నిజంగా గర్వకారణం. ప్రజల భద్రత కోసం కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి పనిచేస్తున్న వీరు మనకు ఆదర్శం అని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# రాత్రి 7 గంటల నుండి జిల్లా లో జాతీయ రహదాలుపై భారీ వాహనాలు ప్రయాణం పై ఆంక్షలు.

**అక్టోబర్ 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** తీరం వైపు పరుగులుతీస్తున్న మెంథా తుఫాన్ నష్ట నివారణకు ప్రత్యేక చర్యలు ప్రజల భద్రత కోసం తుఫాన్ కారణంగా భారీ వర్షాలు ప్రభావిత జిల్లాల్లో రహదారులపై ఆంక్షలు–జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు, మోంతా తుఫాన్ కారణంగా భారీ వర్షాల ప్రభావిత జిల్లాల్లోని జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను, తేది.28.10.2025 న రాత్రి 7 గంటల నుండి నిలుపుదల చేయడం జరుగుతుంది. ప్రజల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కొన్ని అత్యవసర చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి. ఈ నిబంధనలు ఈ రోజు రాత్రి 7:00 గంటల నుండి అమలులోకి వస్తాయి. అన్ని జాతీయ రహదారులు మరియు రాష్ట్ర హైవేల్లో ప్రైవేటు మరియు వాణిజ్య వాహనాల ప్రయాణం పూర్తిగా నిషేధించబడుతుంది. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో వాహనాలు నిలుపుదల చేసుకోవలసిందిగా విజ్ఞప్తి. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చెయ్యొద్దు.ఈ నియమాలు ఎవరి వ్యక్తిగత అసౌకర్యం కోసం కాకుండా, ప్రజల భద్రత కోసం మాత్రమే విధించబడినవి. ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత ఈ నిబంధనలు ఉపసంహరించబడతాయి. ఈ సమయంలో ప్రజలు అలోచించి, సహకరిస్తారని ఆశిస్తున్నాం. వాతావరణ శాఖ ఇచ్చే హెచ్చరికలను, పోలీసు సూచనలను, ఆదేశాలను తప్పకుండా పాటించమని, పోలీసులకు సహకరించమని, అవసరమైన సహాయం కోసం వెనుకాడకుండా తక్షణం సంప్రదించమని విజ్ఞప్తి చేస్తున్నాం. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైనప్పుడు లేదా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు, 247 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వెంటనే డయల్– 112 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్స్ 9392903413, 9440796383, 9440796370 లకు సమాచారం తెలపాలని సూచించారు.



## నెల్లూరు అల్లీపురంలోని విడిది గృహానికి చేరుకున్న పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి గారు.

**అక్టోబర్ 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారికి మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అపూర్వ స్వాగతం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, పలువురు ప్రముఖులు. (బుధవారం) ఉదయం 11.18 గంటలకు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి గారి స్వహస్తములతో నెల్లూరు



మూలాపేటలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన, పూజా కార్యక్రమాలు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆలయ శంకుస్థాపన మహోత్సవానికి విస్తృతమైన ఏర్పాట్లు చేసిన దేవాదాయ అధికారులు.

## తుఫాను తో కుండపోత వర్షం..

పొంగిన, వాగులు, వంకలు

ముందస్తుగా పునరావాస కేంద్రాల ఏర్పాటు........

అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ.........

విద్యాసంస్థలకు సెలవులు

మట్టి మిద్దెలు ఉన్నవారికి నోటీసులు జారీ......

ఎస్టీ కాలనీలో సూచనలిస్తున్న

తహసిల్దారు విజయ్ కుమార్...........



**చాగలమర్రి అక్టోబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్ గా మార్పు చెంది కొండపోత వర్షం కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయని తహసిల్దార్ విజయ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నది తీరా పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాల ప్రజలు, వాగులు వంకలు సమీపములో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. నీటి ఉధృతి వలన ఇళ్లలోనికి పూరిగురిసెలలోకి వర్షపు నీరు చేరి పలు ఇబ్బందులకు గురవుతున్న వారిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని సమీప తాసిల్దార్ పరిధిలో హెల్ప్ డెస్క్ కు సమాచారం అందించాలన్నారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, సివిల్ సప్లై వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో మట్టి మిద్దెలు ఉన్నవారిని సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి చే గుర్తించడం జరిగిందన్నారు. ఢీ వనిపెంటలో 6, చాగలమర్రి 45, చిన్న వంగలి7, చింతలచెరువు 15, మద్దూరు 35, ముత్యాలపాడు 33, గొడిగునూరు 45, మల్లె వేముల మజరాగ్రామాలు సుమారు 94, పెద్ద వంగలి 13, శెట్టి వీడు 10 మట్టి మిద్దెలు ఉన్నాయని గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. వర్షాలకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. వర్షపు నీటితో పంటలో నీటి మునిగాయని, ధాన్యం తడిసి చెడిపోయిందన్నారు. సంబంధిత అధికారులు సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు చంద్రకళ, ఆయా సుజాత, తదితర సిబ్బంది ఊరు గుడిసెల్లో నివాసమున్నవారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అప్రమత్తమయ్యారని తెలిపారు.

## కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్,ఏ,సిరి కలసిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మరియు మాజీ శాలివాహన చైర్మన్ తుగ్గలి నాగేంద్ర



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని రాతన గ్రామంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ. సిరి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర శార్వాతో సన్మానించి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు.

## తుఫాన్ సమయంలో మున్సిపల్ కమిషనర్ ప్రజలకు భరోసా



**అమలాపురం అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షం, ఈదురుగాలులు కొనసాగుతున్నప్పటికీ అమలాపురం మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ప్రజల మధ్యకు వెళ్లి వారిని ఆదరిస్తున్నారు. వర్షాన్ని లెక్కచేయకుండా వార్డులలో పర్యటించి చెట్లు పడిన చోట జేసీబీలతో తొలగింపులు చేపట్టారు. ప్రజల భద్రత కోసం అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉన్నారని కౌన్సిలర్ యేడిద శ్రీను తెలిపారు.

## వాట్సాప్ నుంచి గ్యాస్ బుక్ చేయొచ్చు




**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఎల్పిజి సిలిండర్ను వాట్సాప్లోనూ బుక్ చేసుకోవచ్చు. భారత్ గ్యాస్, ఇండేన్, హెచ్ పి గ్యాస్ కస్టమర్లు తమ రిజిస్టర్డ్ నంబర్ నుంచి కంపెనీ అధికారిక వాట్సాప్ నంబర్కు లేదా ‘ అని మెసేజ్ భారత్చేస్తే చాలు. ఈ 247 సేవ ద్వారా తక్షణ బుకింగ్ కన్ఫర్మేషన్, డెలివరీ ట్రాకింగ్, చెల్లింపు సౌకర్యాలు లభిస్తాయి. భారత్– 1800 22 4344, ఇండేన్ –75888 88824, హెచ్ పి –92222 01122 నంబర్లకు వాట్సాప్ చేయొచ్చు.హెచ్ పి

# గ్రామాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పర్యవేక్షించిన డాక్టర్ రాజేష్ కుమార్

**బద్వేల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం తోట్టి గారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పుటాయిపల్లె గొడుగునూరు అబ్బుసాహెబ్ పేట సైక్లోన్ రిలీఫ్ విలేజ్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను సందర్శించారు ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ జి.రాజేష్ కుమార్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ తీవ్రంగా ఉన్నందువలన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మండలం నందు రిలీఫ్ గ్రామాల నందు వైద్య శిబిరము ఏర్పాటు చేసి 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి తీవ్రమైన వర్షాల వలన నీరు కలుషితమై వాంతులు విరోచనాలు టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నది అన్నారు. అదే విధంగా నీళ్లు నిలువ ఉండటం వలన దోమలు తీవ్రంగా పెరిగి మలేరియా డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు కావున ముందు జాగ్రత్త కోసం విలేజి హెల్త్ క్లినిక్ నందు ప్రభుత్వము నిర్ణయించినటువంటి రిలీఫ్ సెంటర్ నందు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఈ వైద్య శిబిరము నందు క్లోరిన్ మాత్రలు జ్వరాలకు సంబంధించినటువంటి మాత్రలు నొప్పి మాత్రలు యాంటీ స్నేక్ వినం మరియు డాగ్ బిట్ వినం ఇతర వ్యాక్సిన్లు కూడా అందుబాటులో ఉన్నాయని కావున ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు అదేవిధంగా ప్రజలు వైద్య శిబిరానికి వెళ్లి సిబ్బంది చెప్పిన ఆరోగ్య సూత్రాలు పాటించవలనని, ముఖ్యముగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు ముందు జాగ్రత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం కు తరలించవలసిన 108 104 102 వాహనాలను ఉపయోగించుకొని హాస్పిటల్కు వెళ్ళవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్



జె వినయ్ కుమార్ డాక్టర్ సౌమ్య హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు శ్రీరాములయ్య మరియు ఏఎన్ఎంస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుద్రవరం మండలంలో మొంథా తుపాను పై ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాం ...

**రుద్రవరం అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** .- ఎస్సై మహమ్మద్ రఫీ రుద్రవరం మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మొంథా తుపాను వల్ల కురుస్తున్న వర్షాలతో సంభవించే వరద లేదా ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా చేపట్టామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూతక్షణ సహాయక చర్యల కోసం రుద్రవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద జేసీబీలు సిద్ధంగా ఉంచామని అలాగే పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ టీమ్ మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. ముఖ్యంగా వి.ఆర్.ఓ లతో కలిసి మండల కేంద్రంలోని అతి ప్రమాదకరమైన మట్టి ఇళ్లను పరిశీలించి, వాటిలో నివసించవద్దని బాధితులకు నోటీసులు జారీ చేశామని, వారిని సురక్షిత ప్రాంతాలకు లేదా బంధువుల ఇళ్లకు తరలించెల చర్యలు తీసుకున్నామని తెలిపారు. మంగళవారం సాయంత్రంకి సిరివెళ్ల నుండి రుద్రవరం మధ్య ఉన్న వక్కిలేరు వాగు నీటిమట్టం పరిశీలించామని, సాయంత్రం వరకు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నప్పటికీ రాత్రి కురిసే వర్షానికి ప్రమాద తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా ఉండాలని ఎస్సై మహమ్మద్ రఫీ విజ్ఞప్తి చేశారు. మండలంలో ప్రజలకు తుఫాను వల్ల ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే




అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు.

# మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సైక్లోన్ విధులు నిర్వహించాలి
- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించాలి
- పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా తహసీల్దార్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు, తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల,ఎస్.ఐ సత్యన్నారాయణ పలు శాఖల అధికారులతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి నియోజకవర్గ ప్రత్యేక అధికారి , మండల ప్రత్యేక అధికారి , పశువర్ధన శాఖ ఏ.డి రఘునాథ్ పాల్గొని పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సైక్లోన్ కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన చర్చించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.



ఈ నెల 26 వ తేదీ నుండి 30 తేదీ వరకు గ్రామ సచివాలయ ప్రత్యేక అధికారులు కేటాయించిన సచివాలయంలో మండల సచివాలయ కార్యదర్శులు ,సచివాలయం సిబ్బంది సైక్లోన్ విధులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని తెలిపారు. 30 వ తేదీ వరకు 24 గంటలూ సచివాలయంలో ఉండి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. వీటితో పాటు పారిశు




ద్ధ్య పనులను కూడా పంచాయతీ సిబ్బంది గ్రామాలలో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం, ఆర్. ఎం.బి జె.ఈ పీటి రాజు , ఎం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు , ,ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , ఏపిఎం ఆర్ రామమూర్తి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు

- రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- జిల్లా స్పెషల్ అధికారి చక్రధర్ బాబు తో ఫోన్లో సంభాషించిన ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** మొంథా తుఫాన్ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా అధికారులు , ఆమదాలవలస నియోజకవర్గ అధికారులతో తుఫాన్ తీవ్రతపై ఎమ్మెల్యే , రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సలహాలు సూచనలు అందజేసి , అధికారులు తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.ప్రజలు,అధికారులు తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.నీట మునిగి నష్ట పోయిన పంట పొలాలకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందన్న ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తుఫాన్ కోసం నియమించబడిన ప్రత్యేక అధికారి కె.వి. ఎన్ చక్రధర బాబు తో ఫోన్లో సంభాషించారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో రైతన్నల సాగు చేస్తున్న వరి పంట కొంత శాతం మధ్యస్థ దశలో ఉందని కొంత శాతం చివరి దశకు వచ్చిందని పడిపోయిన వరి చేను ధాన్యం రంగు మారిన ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేయాలని జిల్లా అధికారులును, ప్రత్యేక అధికారిని ఆదేశించారు.తుఫాన్ నేపథ్యంలో నీట మునిగిన వరి ధాన్యం తేమ శాతం ప్రభుత్వ నిబంధనలు కంటే ఎక్కువ తేమ శాతం ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయాలని శాఖపరమైన ఉన్నతాధికారులకు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్ని సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో ఉన్న జిల్లా ప్రజలు అందరూ ధైర్యంగా ఉండాలని



తెలిపారు

## తుఫాన్ సమయంలో ప్రజల రక్షణలో ముందంజలో బాపట్ల పోలీసులు

**బాపట్ల అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెట్లు కూలి ట్రాఫిక్ కు ఆటంకం ఏర్పడిన చోట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం వేగంగా స్పందించింది. కటర్లు, క్రేన్లు, బుల్డోజర్లను వినియోగించి చెట్లను క్షణాల్లో తొలగించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.జిల్లాలోని కర్లపాలెం, అడవులదీవి, అమర్తలూరు, నిజాంపట్నం, ఇంకొల్లు, కొరిశపాడు, భట్టిప్రోలు, కారంచేడు పోలీస్ స్టేషన్ పరిధుల్లో పోలీసులు అప్రమత్తంగా పహారా కాస్తూ, లో లెవెల్ బ్రిడ్జిలపై వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాల్లో వాహన రాకపోకలను నిలిపివేశారు.తీవ్ర వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న 7176 మందిని 138 పునరావాస కేంద్రాలకు సురక్షితంగా



తరలించారు. రాత్రి గాలుల వేగం పెరిగే అవకాశం ఉండడంతో భారీ వాహనాలను సురక్షిత ప్రదేశాలలో నిలిపివేయించారు.ఎటువంటి ప్రమాదాలు లేకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీస్ బలగాలు తీసుకుంటున్న వేగవంతమైన చర్యల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పామిడి సీఐ. యుగంధర్. మాట్లాడుతూ.మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరం.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, యువత భవిష్యత్తు భద్రత అంశంపై .పామిడి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ యుగంధర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు వాడకం వల్ల మానసిక, శారీరిక, సామాజిక నష్టాలు వస్తాయన్నారు. మత్తు పదార్థాలు వినియోగించినా, అక్రమంగా నిల్వ ఉంచినా కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరం అన్నారు.

## కోటి సంతకాల సేకరణ నిర్వహించిన కౌన్సిలర్ నాగేశప్ప



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** పట్టణంలోని 1వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు 1వ వార్డు కౌన్సిలర్ మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప నాయకులతో కలిసి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) పద్ధతిలో 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో స్థాపించిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ యత్నాలను నేతలు విమర్శించారు.

## కడప జిజిహెచ్ నందు పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తే ఉద్యమిస్తాం....!

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్...!





**కడప జిల్లా అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్ నేతృత్వంలోని ఆందోళన సమూహం, జిజిహెచ్ (రిమ్స్) సూపరింటెండెంట్ కు శానిటేషన్ కార్మికులు, సూపర్వైజర్లను తొలగించవద్దని వినతిపత్రం అందజేశారు. పద్మావతి శానిటేషన్ కాంట్రాక్టర్ ద్వారా ప్రభుత్వం ఇచ్చిన అగ్రిమెంట్ కారణంగా కొత్తమ్మెన ఉద్యోగులు తీసుకున్నా, గత 16 సంవత్సరాలు పనిచేసిన వారిని తొలగించొద్దని, కేసేరు సురేష్ పైన తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూపరింటెండ్, ఆర్ఎంఓ రేపు (తదుపరి రోజు) జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాల్సినట్టు మౌఖికంగా తెలిపారు.కీలక విషయాలు: శానిటేషన్ కాంట్రాక్టు: ప్రభుత్వం పద్మావతి శానిటేషన్ వర్కర్స్‌కి ఒక అగ్రిమెంటు ఇచ్చినట్లు ఉంది (ఎఫ్టి ఫ్రమ్ ఈనెల 1 నుంచి) ప్రధాన ఆందోళన: గత 16 సంవత్సరాలుగా పని చేసిన శానిటేషన్ కార్మికులను మరియు సూపర్వైజర్లను తొలగించవద్దు.డిమాండ్లు: సురేష్ (యాజమాని తరఫున) పై చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌బీ ఎం.ఓ.యూ ప్రకారం వేతనాలు చెల్లించాలనిబీ పిఎఫ్ ఈఎస్ఐ ప్రతినెల సక్రమంగా చెల్లించాలని వారీగా వీక్లీ ఆఫ్‌లు, సెలవులు నియమాల ప్రతి బంధకంగా అమలు చేయాలని లేబర్ చట్టానికి భిన్నంగా వేతనాలు ఇచ్చే ప్రయత్నాన్ని తప్పించుకోవాలని ు లేకపోతే ప్రజాస్వామ్యంగా ఆందోళన చేస్తామన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్, అపకాస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, అపకస్ జిల్లా అధ్యక్షులు పవన్, రిమ్స్ నాయకులు ఏసన్న, రాజమ్మ, పెంచలమ్మ, విజయ, మున్సిపల్ యూనియన్ నాయకులు సుబ్బారావు, బాలాజీ రావు, సి.పి. రమణ తదితరులు.సూపరింటెండ్ ఆర్ ఎం ఓ ప్రతిక్రియా: ప్రస్తుతానికి ఎవరిని తొలగించరని మౌఖికంగా తెలియజేసి, రేపు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఎదురయ్యే తదుపరి దశలు రేపటి జాయింట్ మీటింగ్‌లో వ్యవహారాలపై స్పష్టత (సమన్వయంపై నిర్ణయాలు).సంస్థ లేదా కాంట్రాక్టర్ మార్పులు ఉంటే, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులు రక్షించబడేలా చట్టబద్ధ ఒప్పందాలపై అమలు నిర్ధారణ. డిమాండ్లకు స్పందనలపై ఏమైనా చర్యలుంటే అదేవిధంగా గణనీయంగా ట్రాక్ చేయటం.సిఐటియు నాయకులు, కార్మికుల సంక్షేమం, చట్టపరమైన హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇకపై ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సిన పనిలేదు...


నవంబర్ 1 నుంచి ఇంట్లోనే అన్నీ...

**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఇకెంతో కాలం ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. దేశంలో కోట్లాది మంది ఆధార్ కార్డుదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ గుడ్ న్యూస్ అందించింది.నవంబర్ 1 నుంచి ఆధార్ కార్డు వివరాల అప్‌డేట్‌లో అతిపెద్ద మార్పు తీసుకరానుంది. ఇకపై పేరు, అడ్రస్, పుట్టిన తేదీ, జెండర్, మొబైల్ నంబర్ వంటి ముఖ్యమైన వివరాలను ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లకుండానే పూర్తిగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను మరింత వేగంగా, సురక్షితంగా మార్చడమే ఈ కొత్త ఆన్‌లైన్ విధానం లక్ష్యం. పెరిగిన అప్‌డేట్ ఫీజులు..2025 సంవత్సరం ఆధార్ చరిత్రలో ఒక ముఖ్య మలుపుగా మారింది. ఈ సంవత్సరం యు ఐ డి ఏ ఐ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఫీజు పెరిగింది: అక్టోబర్ 1 నుంచే అప్‌డేట్ ఫీజు కొద్దిగా పెరిగింది. చిన్న మార్పుకైనా (పేరు, అడ్రస్) ఇప్పుడు రూ. 75, బయోమెట్రిక్ మార్పులకు రూ. 125 చెల్లించాలి.పిల్లలకు ఫ్రీ: 7 నుంచి 15 ఏళ్ల మధ్య ఉన్న పిల్లల ఫింగర్ ప్రింట్స్, బయోమెట్రిక్ మార్చడానికి అయ్యే ఖర్చును యు ఐ డి ఏ ఐ ఉచితం చేసింది. ఒక ఆధార్–ఒక వ్యక్తి: నకిలీ ఆధార్ కార్డులు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని యు ఐ డి ఏ ఐ హెచ్చరించింది.ఫ్రీ గడువు ముగిసింది: జూన్ 14 వరకు ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్లు




ఉచితంగా అప్‌డేట్ చేసుకునే అవకాశం ముగిసింది. ఇప్పుడు అన్ని అప్‌డేట్‌లకు ఫీజు వర్తిస్తుంది. నవంబర్ 1 నుంచి డిజిటల్ అప్‌డేట్ నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న అతిపెద్ద మార్పు ఏమిటంటే.. జనాభా వివరాల అప్‌డేట్ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరగనుంది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల వారికి, చిన్న పట్టణాల వారికి ప్రతి చిన్న మార్పు కోసం కిలోమీటర్లు ప్రయాణించి ఆధార్ కేంద్రాల ముందు క్యూలో నిలబడాల్సిన అవసరం తప్పనుంది. పేరు, అడ్రస్ వంటి జనాభా వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. కానీ ఫింగర్ ప్రింట్స్, ఐరిస్ వంటి బయోమెట్రిక్ అప్‌డేట్స్ కోసం మాత్రం తప్పనిసరిగా ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాల్సి ఉంటుంది.

# తుఫాన్ తీవ్రత నేపథ్యంలో సర్వేపల్లిలో హైఅలెర్ట్






అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గూగుల్ మీట్

**అక్టోబర్ 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** మండలాల వారీగా అధికారులతో మాట్లాడి పరిస్థితులు తెలుసుకోవడంతో పాటు కీలక సూచనలు చేసి, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశం. పలు గిరిజన కాలనీల వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి భోజన సదుపాయం కల్పించామని తెలియజేసిన అధికారులు. మిగిలిన ప్రాంతాల్లోనూ ఇబ్బందులున్న పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన. సహాయ చర్యలకు అవసవమైతే కృష్ణపట్నం పోర్టు తదితర కంపెనీల సహకారం తీసుకుంటామన్న సోమిరెడ్డి. సర్వేపల్లి రిజర్వాయర్, కోడూరు చెరువుతో పాటు అన్ని జల వనరుల్లో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశం. అవసరమైన ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహించడంతో పాటు గర్భిణులను ఆస్పత్రులకు తరలించాలని వైద్యాధికారులకు సూచన. తాగునీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పిలుపు. మనుబోలు మండలం కొలనకుదురు ప్రాంతంలో సహాయచర్యలు చేపట్టేందుకు పడవను అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులను కోరిన సోమిరెడ్డి. కండలేరు స్పిల్ వే దిగువ ప్రాంతంలో ప్రొక్లెయిన్లతో వరదనీటి ప్రవాహానికి మార్గం సుగమం చేసే పనులు కొనసాగుతున్నాయని తెలిపిన అధికారులు. స్పిల్ వే దిగువ ప్రాంతంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, కండలేరు డ్యాం అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచన. అధికారులు బృందాలుగా ఏర్పడి సహాయ చర్యల్లో పాలుపంచుకోవాలని ఆదేశం.

# రాష్ట్ర కుట్రకుకేంద్రం బ్రేక్

పేదవాడికి విద్యను వైద్యాన్ని ఉచితంగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది

మన కాలేజ్ మన బాధ్యత మన హాస్పిటల్ మన ఆరోగ్యం

వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

**రాయచోటి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి,శ్రీ వైయస్.జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మరియు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటీకరణ చేయకుండా నిలబెట్టిన కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. ఇప్పుడు అదే ఉత్సాహంతో,మిగతా మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ ఆసుపత్రిని కూడా ప్రైవేటీకరణ నుండి కాపాడేందుకు మన పోరాటాన్ని మరింత మెరుగుపరుస్తు ఉధృతం చేద్దాం. చంద్రబాబు నాయుడు తన బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ పేదలకు విద్యా వైద్యాన్ని దూరం చేసే కుట్ర పేదవాడి ప్రాణాల్ని గాలిలో దీపంగా చేస్తున్న చంద్రబాబు నాయుడు. అందుకే పేదవాడి సంజీవిని అయినా ఆరోగ్యశ్రీని అనారోగ్య స్త్రీగా మార్చిన ఘనుడు బాబు గారు అందుకే ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యం ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించక సమ్మె చేపట్టారు కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు 3000 వేల కోట్లకు పైగా ప్రభుత్వం బకాయి పడింది ఆ బిల్లుల కోసం చరిత్రలో ఎన్నడు లేని విధంగా యాజమాన్యం ధర్నా చేస్తూ రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించి పేదవాడి వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పేదవాడిని మరింత పేదవాడిగా చేస్తున్న కూటమి సర్కారు. కేంద్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ప్రజలందరూ కూడా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాలి. జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో కష్టపడి పేదలు విద్యకు వైద్యానికి ఇబ్బందులు పడకూడదని ఆ రోజు 17 మెడికల్ కాలేజీలు తెస్తే ఈరోజు ఆ కాలేజీ లన్నీ బాబు గారు ప్రైవేటీకరణ చేయాలని చూశారు కానీ కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని అలా చేయకూడదని నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యను వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని హెచ్చరించదమైనది లేదనుకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదు. అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు
వలసలు నివారించాలి...
ఉల్లి టమోటా రైతులను ఆదుకోవాలి....
మోడల్ స్కూల్ నిర్మించాలి...
పంట పొలాల సమస్యలను పరిష్కరించాలి...
పిఆర్ రోడ్లు మరమ్మత్తులు చేయాలి...

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని రైతులు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి, శ్రీరాములు,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వాల్మీకి సర్కిల్లో కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు ఎదురుచూసిన రైతులకు చుక్కెదురైంది, తుగ్గలి మండలం రాతన గ్రామంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల పరిశీలించి, వెనదురిగి వెళ్ళింది, తుగ్గలి మండల కేంద్రముకు రాకపోవడంతో తుగ్గలి మండల కేంద్రమైన వాల్మీకి సర్కిల్లో రోడ్డుపై రాస్తారోకో చేసిన సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు మరియు రైతులు, ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి శ్రీరాములు మాట్లాడుతూ, తుగ్గలి మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని, మండలంలో రైతు పండించిన పంటలు,అకాల వర్షాల వలన పూర్తిగా దెబ్బ తిన్నాయని, అందువలన పనులు లేక ఇతర రాష్ట్రాలకు ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక టమోటా, ఉల్లి, ఆముదములు,పంటలకు పెట్టిన పెట్టుబడులు రైతులకు రాలేదు గ్రామాలలో రి సర్వే జరిగిన సందర్భంగా పంట పొలాలు అవుకుతావుకలు పెండింగ్ లో ఉన్నాయని, రైతులు ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటే కలెక్టర్ ఆఫీస్ పేరుతో ఇక్కడ అధికారులు కాలయాపన చేస్తున్నారు, కావున కలెక్టర్ గారు ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతులు, నారజల్ల శేఖర్ , రామాంజనేయులు, హనుమన్న, నరసింహులు, గిరి గట్ల వెంకటేష్ , నారాయణ, వర ప్రసా, సుంకన్న, తదితర రైతులు పాల్గొన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** వర్షానికి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని మరియు దొర్నిపాడు మండలంలో ఉద్యోగాల పేరిట డబ్బులు కట్టి మోసపోయిన ప్రజలకు న్యాయం చేయాలంటూ ఈ రెండు విషయాల పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలసి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేభూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.వర్ష ప్రభావం వల్ల రైతులు కోసి ఆరబెట్టిన ధాన్యం సుమారు 1,35,000 క్వింటాలు నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి తుఫాను తగ్గిన వెంటనే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కోత దశలో ఉన్న పంట కూడా సుమారు 88 వేల క్వింటాలు పంట నష్టం వాటిల్లిందని వారిని కూడా ఆదుకోవాలని అలాగే దొర్నిపాడు మండలంలో హెల్త్ అండ్ వెల్త్ ద్వారా ప్రజల నుండి డబ్బులు కట్టించుకోని ప్రజలకు మోసం చేశారని విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ తీసుకు వెళ్లడం జరిగింది.తుఫాన్ తగ్గిన వెంటనే డిజిపి కి ఆదేశాలు జారీ చేసి మోసపోయిన ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగింది.

## ఆళ్లగడ్డ తాలూకా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి




**ఆళ్లగడ్డ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఈ రెండు మూడు రోజులు పడనున్న భారీ వర్షాలకు ఆళ్లగడ్డ తాలూకా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఏ సమస్యలు ఉన్నా కూడా తక్షణమే తెలియజేయాలని దీనికి సంబంధించి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని 9993339350 నెంబర్ కు కాల్ చేసి ప్రతి ఒక్కరు తెలియజేయాలని, ప్రజలందరికీ ఈ నెంబర్ అందుబాటులో ఉంటుందని ఏ సమయంలోనైనా మీ సమస్యలు తెలియజేయగలరని ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.

## కడప జిల్లాలో భారీగా ఎర్రచందనం దుంగలు స్వాధీనం..



**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** వేంపల్లి రేంజ్ లోని బోలగొంది చెరువు అటవీ ప్రాంతంలో సి గ్రేడ్ కు చెందిన 40 ఎర్రచందనం దుంగలను, ఒక బైకును స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు. ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్, మరొకరి కోసం గాలింపు. వివరాలను వెల్లడించిన జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ లో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను స్థానిక కార్పొరేటర్,



**అక్టోబర్ 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నాయకులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలసి పనులను పరిశీలించిన టిడిపి నాయకులు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్ పై అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం.ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా ,ఎప్పుడూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుంది. భారీ వర్షాల కారణంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉండవలసిందిగా కూటమి నాయకులకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు సూచించారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహాగిరి , 25వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు శేషు యాదవ్, టిడిపి నాయకులు కాకుపల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**కూటమి ప్రభుత్వం హామీ అమలు చేయాలి**

**ఏపీ భవణ నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ**

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం రద్దు చేసిన భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏపీ భవణ నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ డిమాండ్ చేశారు.మంగళవారం ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు చట్టం 1996.ను పటిష్టంగా అమలు చేస్తూ వెల్ఫేర్ బోర్డు ద్వారా పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం హామీని గాలికి వదిలి సమీక్షలు సభలు పేరుతో కాలం గడుపుతూ సమస్యలను మరింత జటిలం చేస్తుందని అన్నారు గత ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని కార్మికుల కడుపులు కొట్టిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల కన్నీరు తుడుస్తామని గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడంతో పాటు మరిన్ని పథకాలతో కార్మికుల సంక్షేమ ధ్యేయంగా కోటము ప్రభుత్వం పని ఇవ్వగలం పాదయాత్రలో అనేక జిల్లాలో మాట్లాడిన మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు కనీసం ఇచ్చిన మాటకు కట్టుబడిన దాఖలాలు కనబడటం లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డుకు తన సొంత నిధులు కోటి.రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ఇచ్చిన హామీ మరిచిపోయారా అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడిచిపోయిందిని అధికారుల చుట్టు ఎమ్మెల్యేలకి మంత్రులకి జిల్లా కలెక్టర్ గారికి అనేక దపాలుగా .నిరసన తెలియజేసి వినతి పత్రాలు ఇచ్చిన సంక్షే బోర్డు ను. పునరుద్ధనకై ఈ ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకో లేదుని ఆవేదన వ్యక్తం చేశారు గత అసెంబ్లీ సమావేశంలో కూటమి ఎమ్మెల్యేలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను పునరుద్ధరణ చేస్తాం వాళ్లకి ఎన్నికలలో హామీ ఇచ్చాం అని మీ ఎమ్మెల్యేలు చెప్పిన ఈ ప్రభుత్వానికి తన ఎమ్మెల్యేలు చెప్పిన కూడా ఏమాత్రం ఛీమ కొట్టినట్టు కూడా లేదని ఇప్పటికైనా కూటమే ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు 1996 చట్టాన్ని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకే అందే విధంగా ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని పెండింగ్లో ఉన్న 46వేల క్లెయిమ్స్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివ, జిల్లా అధ్యక్షులు ఎం గంగాధర్ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగా 15 నెలల పై బడి కావస్తున్న సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయలా పెండింగ్లో ఉన్న 46,000 క్లైమ్సు రిలీజ్ చేయలేదు అని ఆవేదన చెందుతున్నారు 2014లో ఇప్పుడున్న ముఖ్యమంత్రి గారు చంద్రబాబునాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికులకు పనిముట్లు ఇచ్చారు ఆ పనిముట్లు ఇంకా లేబర్ ఆఫీస్ లో తూర్పు పట్టిపోతున్నాయి ఆ పనిముట్లన్నీ ఎవరైతే రిజిస్టర్ అయిన




కార్మికులు ఉన్నారు వారికి అందజేయాలని ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం అలాగే పట్టణ మండల ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మికులు ఇంటి అద్దె ఇల్లు కట్టుకోలేక కుటుంబ పోషణ కరువై పనులు సక్రమంగా దొరక్క నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయి. అంటే భవన నిర్మాణ కార్మికులకు చాలా దుర్భర జీవితంలో అనుభవిస్తున్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధన చేయాలి. లేనపక్షంలో భవిష్యత్తు కార్యక్రమం రూపొందిస్తామని ఈ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర, కార్యదర్శి సలీం భాషా,వేణుగోపాల్ రెడ్డి నరసింహులు రామాంజనేయులు ,కేబాలకృష్ణ, గఫూర్, మహమ్మద్, హుస్సేన్, నరసింహ, జి రమణ, మల్లికార్జున శ్రీనివాసులు హుస్సేన్,మహభూబ్ వలీ, షబ్బీర్,కలీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-క్రాప్ లో నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**ప్రజా జ్యోతి తుగ్గలి** ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-క్రాప్ లో నమోదు చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం తుగ్గలి మండలం రాతన గ్రామంలో రైతులు ఉల్లి గ్రేడింగ్ చేస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంట వివరాలను తప్పనిసరిగా ఈ-క్రాప్ యాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని, తద్వారా పంట బీమా, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు..రైతులతో నేరుగా మాట్లాడుతూ... పంటల వ్యయాలు, మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉల్లి పంట సాగు ఎకరాకు సుమారు రూ.75 వేల నుండి రూ.1 లక్ష వరకు ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. మండల పరిధిలో మొత్తం 21 వేల మంది రైతులు 25 వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారని, అందులో ప్రధానంగా కందులు, సజ్జలు, పత్తి, టమోటా, ఉల్లి పంటలు ఉన్నాయని తెలిపారు. అలాగే, ఉల్లి పంట విషయంలో 941 మంది రైతులు 2051 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేస్తున్నారని, మండల వ్యవసాయ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. పంటలసాగులో రైతుల శ్రద్ధ, కష్టపడి పనిచేసే తీరును కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ..పంటల సాగును వంద శాతం ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని, రైతులకు అవగాహన కల్పించి, సకాలంలో ఈ క్రాప్ నమోదు జరిగేలా పర్యవేక్షించాలని



ఆదేశించారు.కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఎమ్మార్వో రవి, ఎంపీడీవో విశ్వ మోహన్,డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, అగ్రికల్చర్ ఏవో సురేష్ యాదవ్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, వీఆర్వో నాగేంద్ర,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుఫాను నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి...







**మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే ఎమ్మెల్యే కాకర్ల మొంథా తుఫాన్ బాధితులకు కాకర్ల సురేష్ సహాయహస్తం.**

**కలిగిరి అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** గత కొన్ని రోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో కురిసిన వర్షాలు, నిన్న రాత్రి నుండి మొంథా తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలు ప్రజల జీవితాలను దెబ్బతీశాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండటంతో పాటు వాతావరణంలో చలి తీవ్రంగా పెరగడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు ప్రజల పట్ల తమ హృదయపూర్వకమైన మానవతా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు.ప్రజల బాధను అర్థం చేసుకొని, స్వయంగా రంగంలోకి దిగిన ఎమ్మెల్యే గారు కలిగిరి మండల కేంద్రంలోని టుబాకో బోర్డు ఎస్టీ కాలనీలోని సుమారు 100 కుటుంబాలకు దుప్పట్లు, ఆహార పదార్థాలు, తినుబండారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ " ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడటం నా బాధ్యత. ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా కూడా అవసరమైన సహాయం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలందరూ తుఫాను నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సహాయం కొరకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గారి ఈ సేవా తపనను, మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ "ప్రతి సందర్భంలో ప్రజల పక్కన నిలబడి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు నిజమైన ప్రజానాయకుడు" అని అభిప్రాయపడ్డారు.

# భూములు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**రుద్రవరం అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని చిన్న కంబలూరు గ్రామంలో భూములు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ధోని అల్ఫ్రెడ్ కు వినతి పత్రం అందజేశారు. మండలం లోని చిన్న కంబలూరు గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన వికలాంగుడు ఎన్ సుధాకర్ కి లోని సర్వే నంబర్ 270 / 2, విస్తీర్ణము 3 ఎకరాలు గల భూమిని ప్రభుత్వం 2006లో డి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారు.. ఆ భూమి సాగు చేసుకునే జీవనం సాగించే క్రమంలో కొందరు అదే గ్రామానికి చెందిన భూకబ్జాదారులు ఆ భూమిని నకిలీ పట్టాలతో ఆక్రమించి కోర్టుకు కేసు వేయగా ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానం కోర్టు సుధాకర్ వికలాంగునికి అనుకూలంగా తీర్పు ఇచ్చారు .అయితే నకిలిపటాలతో భూమిని ఆక్రమించిన వారిపై ఇంతవరకు నంద్యాల జిల్లా ఎస్పీ ,నంద్యాల జిల్లా కలెక్టర్ ని పలుసార్లు అర్జీ రూపంలో విన్నవించుకున్న న్యాయం జరగకపోగా.. వికలాంగుల ఆదరణ సేవా సమిత్ రాష్ట్ర అధ్యక్షులు మరియు దాసు అధ్యక్షతన పలువురు వికలాంగులతో రుద్రవరం తాసిల్దార్ కలిసి పొలానికి సంబంధించిన విషయం అంతా సవివరంగా తెలియజేయడం జరిగింది. అయితే రెవెన్యూ అధికారులు కలెక్టర్కి తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వడం జరిగింది.. ఆ ఎండార్స్మెంట్ కూడా తప్పు అని సంబంధిత తాసిల్దార్ గారికి వివరించడం జరిగింది .అన్ని రెవెన్యూ రికార్డులు పరిశీలించి భూకబ్జాదారులపై నకిలీ పట్టాలతో సుధాకర్ భూముల ఆక్రమించిన వారిపై వికలాంగుల చట్టం 2016 మరియు సివిల్ క్రిమినల్ కేసు నమోదు చేయాలని అలా చేయని పక్షంలో రుద్రవరం తాసిల్దార్ ఎదుట అన్ని వికలాంగుల సంఘాల మరియు ప్రజా సంఘాల నాయకుల మద్దతు తో భారీగా తాసిల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నీ త్వరలో





కలవనున్నట్లు మరియదాసు తెలియజేశారు కావున వికలాంగులకు న్యాయం చేసేంతవరకు అన్ని వికలాంగుల సంఘాల మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆదరణ సేవా సమితి వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు జజారి మరి దాస్ నంద్యాల జిల్లా మహిళా వికలాంగుల అధ్యక్షురాలు కె శివమ్మ మరియు ఎన్ సుధాకర్ రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్లా సత్తార్ ఎల్లప్ప సులోచన పాల్గొని35 కేజీల రేషన్ కార్డులు మరి ఇంటి పట్టాలు అను సమస్యల పైన తాసిల్దార్ గారిని అడగడం జరిగింది. సానుకూలంగా స్పందించి వీటిని అన్నిటిని ప్రభుత్వానికి పంపించి నీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## మేకపాటి రాజమోహన్ రెడ్డి గారితో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారు మర్యాదపూర్వక భేటీ.



**అక్టోబర్ 28 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**పెద్దలు, మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి గారిని నెల్లూరు డైకస్ రోడ్ లోని వారి నివాసంలో మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం జిల్లా, రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయాల గురించి రాజమోహన్ రెడ్డి గారితో చర్చించుకున్నారు.ఈ భేటీలో పాల్గొన్న..ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు, మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు గారు, ఛైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ గారు, వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి గారు, వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి గారు, కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు బిరదవోలు రూప్ కుమార్ రెడ్డి గారు.

## ముగతి: వ్యవసాయ శాఖలో ఉద్యోగం పేరిట రూ. 3.10 లక్షల మోసం



**ఏమ్మిగనూరుఅక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** వ్యవసాయ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 3 లక్షల 10 వేలు తీసుకుని మోసం చేశాడని నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన ఈడిగ భారతి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు ఫిర్యాదు చేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత ఉద్యోగం ఇవ్వకపోగా, తిరిగి కూడా ఇవ్వలేదని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మొంథా తుఫాన్‌పై రైతులు అప్రమత్తంగా ఉండాలని బీఎస్పీ సూచన




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** మొంథా తుఫాన్ ప్రభావంతో రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి మండలాల రైతులు అప్రమత్తంగా ఉండాలని బీఎస్పీ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ యర్రం వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్ సూచించారు. గత మూడు రోజుల వర్షాలతో వరి, బొప్పాయి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో నష్టాలపై ప్రభుత్వం తక్షణ సర్వే నిర్వహించి రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు హామీ ఇచ్చిన 20 వేల ఆర్థిక సహాయం ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. రైతులకు న్యాయం జరగనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి....

**ఎంపీడీవో భాగ్యలక్ష్మి.**



**రుద్రవరం అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి ప్రజలకు సూచించారు. మంగళవారం ఆమె ఆలమూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పంచాయతీ కార్యదర్శి పాములేటి గ్రామంలోని త్రాగునీరు సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర అంశాలపై గ్రామంలో తిరిగి పరిశీలించారు. ముఖ్యంగా మట్టి మిద్దెలో నివసించే వారిని గుర్తించి వెంటనే వారిని ఖాళీ చేయించారు. అలాగే ఆలమూరు గ్రామ సమీపంలో చాగలమర్రి వెళ్లే ప్రధాన రహదారిలో ప్రవహిస్తున్న వాగు దగ్గర ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయించారు. భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు ఇళ్లలోనే ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటవద్దన్నారు. మతిమిద్దెల్లో నివసించేవారు వెంటనే ఖాళీ చేయాలన్నారు. ఆమె వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## మొంథా తుఫాన్‌పై ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కీలక ఆదేశాలు...



**దుత్తలూరు అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి డి ప్రసాద్)**మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అధికారులు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచించారు తుపాన్ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నియోజకవర్గంలోని ప్రతి శాఖాధికారులు తమ పరిధిలో ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఈ తుపాన్ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీసే అవకాశం ఉంది. ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ప్రభుత్వం ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తిగా సిద్ధంగా ఉంది. అవసరమైతే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి ప్రజలను ముందుగానే అక్కడకు సురక్షితంగా తరలించాలి ప్రజలను అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని, ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు.

# లోతట్టు ప్రాంత ప్రజలకి అభయహస్తం..







**మొంథా తుఫాన్‌పై 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జి అలెర్ట్....!**

**భోజన వసతి కల్పిస్తూ.....అన్నివేళలా అందుబాటులో అక్కలరెడ్డి నారాయణ రెడ్డి**

**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లావ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరికలు వాతావరణ శాఖ జారీ చేస్తున్న నేపథ్యంలో నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా మూడవ డివిజన్ రాజీవ్ గాంధీ కాలనీ, దీన దయాల్ నగర్ మరియు పలు ప్రాంతాలలో 3వ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి లోతట్టు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తు ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరేవేసే దిశగా అన్ని చర్యలు తీసుకునేందుకు తమ వైసిపి నాయకులనుండి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరు సహాయక చర్యలను పాల్గొంటున్నారని వారికి అవసరమైన అత్యవసర సరుకులు మరియు వైద్య సేవలు అన్నివేళలా అందించేందుకు తాము అన్ని చర్యలు తీసుకున్నామని ప్రజలకు భరోసాన్ని ఇవ్వడం జరిగింది. తీవ్ర వాయుగుండం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఏ నిమిషం ఎలా ఉంటుందో అంచనా వేయలేమని మీ తీవ్ర తుఫాను కాస్త తగ్గుముఖం పట్టే వరకు ప్రతి ఒక్కరూ ఇళ్లల్లోనే ఉంటూ, సురక్షిత ప్రాంతాలలోనే ఉండాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్నం లోటతు ప్రాంత ప్రజలందరికీ భోజన వసతి కల్పించి వారికి మూడవ డివిజన్ వైయస్సార్సీపి ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ భోజనాల పంపిణీ కార్యక్రమం లో అభిషేక్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, హరిబాబు, ప్రకాష్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కాలనీలు అధ్వానం

# .వర్షం వస్తే మునుగుతున్న కాలనీలు.



**పోడూరు, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** వర్షం వస్తే చాలు రోడ్లు లేక నరకం అనుభవించవలసి వస్తుందని అడ్డపుంత కాలనీ వాసులు వాపోతున్నారు. తుఫాను సమయంలో కాలనీ ప్రజల పరిస్థితి తెలుసుకోవడానికి వెళ్ళిన సిపిఎం పెనుగొండ మండల కార్యదర్శి ఎస్కే పాదుషా మాట్లాడుతూ గత ఆరు ఏళ్లుగా ప్రజా ప్రతినిధులు అధికారులు చుట్టూ తిరుగుతున్న కాలనీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వర్షం వస్తే ఐదు పర్లాంగులు నడిచి వెళ్లవలసి వస్తుందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు . 100 కుటుంబాల పైగా నివసించడానికి కాలనీలు ఇచ్చినా మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇళ్ళు నిర్మించుకోలేక పోతున్నారని చెబుతున్నారు. బడికి వెళ్లే పిల్లలు వృద్ధులు కాలనీ రోడ్డు పై నడుస్తూ జారిపడుతున్నారని వాపోయారు . ఇల్లు కట్టుకుంటే రోడ్లు, త్రాగునీరు, కరెంటు, బడి, ఆసుపత్రిలు వస్తాయని కలలు కన్న కాలనీ వాసులకు నిరాశే ఎదురయిందని తెలిపారు . ఇప్పటికైనా ప్రభుత్వం పెనుగొండ అడ్డపుంత కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించాలని పాదుషా కోరారు. ఈ కార్యక్రమంలో కుడిపూడి ప్రసాద్ రావు, జక్కం శెట్టి రవికుమార్, కర్రీ లవరాజు, సానబోయిన శ్రీనివాసరావు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# తుపాన్ ని లెక్కచేయని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డు,రిలయన్స్ పెట్రోల్ బంక్, సినిహబ్ వద్ద రోడ్ల మీద వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నందున తుపాన్ ని సైతం లెక్కచేయకుండా అధికారులను వెంటబెట్టుకొని వర్షపు నీరు నిలిచిపోకుండా సహాయక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు కాల్వల్లోని వ్యర్థాలను తీసేయాలని,వర్షపు నీరు,డ్రైనేజీ నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని రోడ్ల మీద వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని,పెన్నా పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని,మొంథా తుపాన్ ప్రభావం తగ్గేంత వరకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయక చర్యలు అందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిశ్రీ ,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి,ప్రొద్దుటూరు మండలం ప్రత్యేక అధికారి అలాగే డి సి ఓ వెంకట సుబ్బయ్య గారు,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి,మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, ఎమ్మార్వో గంగయ్య, రోడ్డు భవనాల ఈ ఈ రామాంజ నేయులు, రోడ్డు భవనాల డి ఇ నరసింహులు, ఏ ఈ వెంకట రమణ,శివాలయం దేవస్థానం ధర్మకర్త సోమా తిరుమలనాథ్, కొత్తపల్లె పంచాయతీ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు...



**పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు..**

**వరికుంటపాడు అక్టోబర్28(ప్రజాజ్యోతి ప్రతినిధికె. సంతోష్ )** మండలంలోని పునరావాస కేంద్రాలను మంగళవారం తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్, ఎస్సై రఘునాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ మాట్లాడుతూ మండలకేంద్రమైన వరికుంటపాడు, పెద్దిరెడ్డిపల్లి పాఠశాలలో ఉన్న బాధితులకు దుస్తులు, ఆహారం, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో వ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా తీవ్ర తుఫానుగా మారిందని ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు మండలంలోని రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తీవ్ర తుఫాన్ ప్రభావం బలమైన గాలులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పలు సూచికలను,హెచ్చరికలను ఆయన చేశారు. పాడుబడిన పెంకుటిల్లు, పూరి పాకలలో నివాసముండేవారు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ణయించిన పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు ముందుగానే ఆస్పత్రిలో చేరాలని తుఫాను ప్రభావం పెరిగాక ఇబ్బంది ఏర్పడవచ్చు అని ఆయన సూచించారు. దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, వృద్ధులు నిత్యసరమైన వైద్య పరికరాలను, మందులను ముందుగానే సమకూర్చుకోవాలని హెచ్చరించారు. మండలంలో వరికుంటపాడు, పెద్దిరెడ్డిపల్లి గ్రామాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యాశాఖ అధికారులు తుఫాను ప్రభావం వలన అన్ని పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో పాఠశాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులు నిధులు నిర్వహిస్తారని అత్యవసర వైద్య నిమిత్తం ఏఎన్ఎంలు అందుబాటులో తెలిపారు. పునరావాస కేంద్రంలలో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వమే ఆహారాన్ని అందిస్తుందని, ఏర్పాట్లు రెవెన్యూ, పౌర సరఫరాలు పంచాయతీ అధికారులు సంయుక్తంగా పరవేక్షిస్తున్నట్లు తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్, స్థానిక విఆర్ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావం తగ్గేంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



**మాజీ జడ్పీటిసి సభ్యురాలు కలివెల. జ్యోతి.**

**.ఎవరు అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తుంది....**

**.చెరువులు వాగులు కుంటల దగ్గరకి వెళ్ళకండి...**

**సీతారామపురం అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలో తుఫాన్ కారణంగా ప్రభావితమయ్యే ప్రాంతాల్లో ఉన్నా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీతారామపురం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కలివెల జ్యోతి తెలిపారు.మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండబోతుందని ప్రాంతాల చాలా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. తుపాన్ తీరం దాటే సమయంలో విపరీతమైన గాలులు వీచే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ల నుంచి ఎవరూ బయటికి రావద్దని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నారని తెలిపారు. పలువురు అధికారులతో మరియు ప్రజలతో ఫోన్ లో సంభాషిస్తూ ప్రజలకు తగిన సూచనలు, సహాయాలు ఇస్తున్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు కూడా తప్పనిసరి అయితేనే బయటికి రావాలన్నారు.రెండు రోజులు ఈ భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. నిర్లక్ష్యంతో ఉండి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని ..పురాతన ఇళ్లు, చెట్లు కింద ఉండకండి.. సురక్షిత ప్రాంతాలకు నివసించాలని సూచించారు. మండలంలోని కంట్రోల్ రూమ్ కు లేదా తమ ఫోన్ నెంబర్ సమాచారం ఇచ్చినా అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తారని ప్రజలకు సూచించారు.

## మొంథ తుఫాన్ వల్ల ప్రజలు జాగ్రత్త....

**అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన: సిపిఐ**



**గోపవరం అక్టోబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు బద్వేల్ నియోజక వర్గం లో మొంత తుఫాన్ ప్రభావం వలన చెరువు లు, కుంటలు లు వాగులు వంకలు, నీటి ప్రవాహం పెరుగుతున్నాయని .ఈనెల 28 .29 తేదీల్లో దూసుకొస్తున్న మొంథ తుఫాన్ కాకినాడ తదితర తీరప్రాంతాల్లో తీరం దాటే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యమైన అవసరం ఉంటేతప్ప. ఏ ఒక్కరు ఇంటి నుండి భయట కురావద్దని .భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి పిడుగు మస్తాన్ అన్నారు . అలాగే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పోకుండా చూడాలని, త్రాగునీరు సమస్య రాకుండా ప్రజలకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా చూడాలని, ఒక పక్క ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతున్నారు అందువలన ప్రధమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు జరగకుండా అధికారులు అప్రమత్తమై ఏ ఏ ప్రాంతాలలో అవసరమైతే ఆయా ప్రాంతాలలో అధికారులు జాగ్రత్తలు తీసుకొని ప్రజల అవసరాలు తీర్చాలని, లోతట్టు ప్రాంతాలలో అధికారులు పర్యటించి వెంటనే సహాయక చర్యలు చేపట్టి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని .అలాగే అవసరమైతే సిపిఐ కార్యవర్గం ద్వారా మా వంతు సహకారం గా మేము కూడా ప్రజలకు అందుబాటులో ఉంటామని వారికి కావాల్సిన సహాయం మేము అందిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితి కార్యదర్శి పిడుగు మస్తాన్ ఒక ప్రకటనలో తెలపారు .

## వర్షాలు తగ్గేవరకు పంటలు కోతలు కోయవద్దు.



**రుద్రవరం అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** మండల వ్యవసాయ అధికారి ప్రస్తుతము తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలు తగ్గేవరకు పంట కోతలు కోయ్యవద్దని జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి, ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ శేఖర్ రైతులకు సూచించారు. మంగళవారం వారు మొంథ తుఫాన్ వలన రైతులకు పంటలలో కలుగు నష్టాలపై అవగాహన కల్పించుటకు మండలంలోని నర్సాపురం, ఆలమూరు రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యం గా పొలంలో వున్న మొక్కజొన్న పంటను వర్షం తగ్గేంతవరకు కోయవద్దని, మొలక రాకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణం ను పిచికారి చెయ్యాలని తెలిపారు. వరి లో అధిక వర్షాలవల్ల పాముపోడ తెగులు ఎక్కువగా ఆశిస్తుందని దాని నివారణ కు వర్షం తగ్గిన తరువాత అధిక నీరుని కాలువలద్వారా తీసివేసి, ప్రొపికోనోజోల్ 2 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెనని సూచించారు. రైతులు తడిచి, మొలకవచ్చిన మొక్కజొన్నను కొనుగోలు చేస్తే రైతులందరూ లబ్ది చేకూరుతుందని అడిగారు అలాగే ప్రభుత్వం ద్వారా సబ్సిడీ క్రింద తార్పాలిన్ పట్టలు ఇవ్వవలసిందిగా కోరారు. జిల్లా వ్యవసాయాధికారి స్పందించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. మొక్కజొన్న మార్కుఫెడ్ కొనుగోలు చేస్తుందని అయితే మొలకవచ్చిన మొక్కజొన్న గురించి ప్రభుత్వ అనుమతి కోరతామని తెలిపారు. పంట నష్టం జరిగితే రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా నష్టాలను అంచనాలను ప్రభుత్వం నకు పంపుతామని తెలిపారు. వీరి వెంట మండల వ్యవసాయాధి కారి జి. సుమతి, రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## మట్టి మిద్దెల్లో నివసించే వారిని గుర్తించి కాళీ చేయించండి

**.తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్.**



**రుద్రవరం అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని ఆయా గ్రామాల్లో మట్టి మిద్దెల్లో నివసించే వారిని గుర్తించి కాళీ చేయించాలని తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ వి ఆర్ ఓ ల ను ఆదేశించారు. మంగళవారం తాసిల్దార్ మాట్లాడుతూ వీఆర్వో లు అందరూ వారి గ్రామాలలోని ప్రమాదకరమైన మట్టి మిద్దెలలో నివాసముంటున్న వారికి అన్ మోంథా తుఫాను గురించి తెలియజేసి వెంటనే ఇల్లు ఖాళీ చేయ వలసినదిగా నోటీసులు యిచ్చి వారిని గ్రామములోని హైస్కూల్ లేదా అప్పర్ ప్రైమరీ స్కూల్ లో నివసింపజేయ వలసినదిగా సూచించారు. ఇందుకు గ్రామ పెద్దల సహకారం తీసుకో వలెను. అలాగే గ్రామాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చోటుకు మనుషులను లేదా వాహనాలను వెల్లకుండా చర్యలు తీసుకోవాలి. ఉధృతంగా ప్రవహిస్తున్నవాగులు, వంకలు దగ్గర ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలన్నారు.ఏ విధమైన సమస్య గుర్తించినా, సంఘటన జరిగినా వెంటనే కార్యాలయమునకు తెలియజేయాలన్నారు.

## కమ్మూరు లో కోటి సంతకాల సేకరణ,

**రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన వైసీపీ నాయకులు**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర మెంబెర్ శ్రీ వై విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు కూడేరు మండలం కమ్మూరు గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ రంగారెడ్డి అధ్యక్షతన 28/10/2025 మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిధిలుగా మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సేజాల దేవేంద్ర నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వడ్డే గంగాధర్ హాజరు అయినారు. నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మరియు పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది అందరి ఆమోదం తో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు : పాటిల్ రామసుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శులు : పల్లా నారాయణ స్వామి మచ్చా ఈశ్వరయ్య కె బసప్ప టీ క్రిష్ణ కార్యదర్శులు: పెద్ద రంగా రెడ్డి వై సుబ్బన్న సి అనిల్ కుమార్ సంగప్ప కమిటీ సభ్యులు పి వెంకటరామి రెడ్డి ఏ నాగభూషణం వీర నారాయణప్ప వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి సర్పంచ్ రంగారెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి దేవేంద్ర గంగాధర్ స్థానిక వైస్సార్సీపీ నాయకులు అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు అందరు ఉరవకొండ మాజీ వై విశ్వేశ్వరరెడ్డి కి కృతజ్ఞతలు తెలియాచేయడం జరిగింది.

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో ముంపు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు....





- ఇందుకూరుపేట, గంగపట్నం, ముదుర్తి పాలెం, పాటూరు, వేగూరు,ఇనమడుగు గ్రామాలలో పునరవాస కేంద్రాల ఏర్పాటు...
- అధికారులతో కలిసి సహాయక చర్యలలో పాల్గొంటున్న స్థానిక టిడిపి నాయకులు...
- నియోజకవర్గ వ్యాప్తంగా పునరవాస కేంద్రాలలో సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి....

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు కోవూరు నియోజకవర్గంలోని పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకుంటూ సహాయక చర్యలపై అధికారులు మరియు నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాలతో ఇందుకూరుపేట మండలంలోని ముదిర్తిపాలెం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను స్థానిక హై స్కూల్ కు తరలించి భోజన వసతులు కల్పించారు. టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, దాసరి విజయ్ కుమార్ స్థానిక అధికారులతో కలిసి భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఇందుకూరు పేట మండలం గమ్మల్లపాలెం మరియు ఇందుకూరుపేట గ్రామ హరిజనవాడ, అరుంధతి వాడలలోని వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టారు. కోవూరు మండలం వేగూరు సర్పంచ్ అమరావతి ఆధ్వర్యంలో వేగూరులోని ముంపు ప్రాంత వాసులకు సమీపంలోని పాఠశాలలో పునరవాసం కల్పించారు. ఇనమడుగు, పాటూరు, నార్త్ రాజుపాలెం వినాయక కాలనీ తదితర ప్రాంతాలలో స్థానిక టిడిపి నాయకులు అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైతే స్థానిక నాయకుల సహకారం తీసుకుని ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అధికారులకు సూచించారు.

# తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తహసీల్దార్ గంగయ్య, రూరల్ ఎస్సై కె.సి.రాజు

**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మెంథా తుఫాను రాత్రికి ఆంధ్రప్రదేశ్ లో తీరం దాట నున్న నేపథ్యంలో భారీ వర్షాలు సూచనలు ఉన్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ గంగయ్య, రూరల్ ఎస్సై కె.సి. రాజు తెలిపారు. మంగళవారం వారు మండలంలోని బంక చిన్నాయపల్లె గ్రామాన్ని సందర్శించి ప్రజలకు సూచనలు చేశారు. పుకార్లను నమ్మకూడదని, భయపడకుండా ప్రశాంతంగా ఉండాలని, అత్యవసర కమ్యూనికేషన్ కోసం మొబైల్ ఫోన్లను ఛార్జింగ్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. వాతావరణ హెచ్చరికలు కోసం మెసేజ్‌లను గమనిస్తూ ఉండాలన్నారు. తుపాను సమయంలో అవసరమైన వస్తువులతో అత్యవసర వస్తు సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలి. విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర విలువైన డాక్యుమెంట్లను వాటర్ ప్రూఫ్ కవర్లలో భద్రపరచుకోవాలని వివరించారు. భారీ వర్షాలు, ఉరుములు, మెరుపుల సమయంలో ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలని, ఎలక్ట్రికల్ పరికరాలు, గ్యాస్ కనెక్షలను తీసివేయాలని, తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని తెలిపారు. ఒకవేళ ఇల్లు సురక్షితం కాదనుకుంటే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ప్రదేశాలకు చేరుకోవాలన్నారు. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు



స్తంభాల కింద నిలబడకూడదని, పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాళ్లను విప్పి,వాటికి వదిలివేయాలని వివరించారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ వారు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ఇనమడుగు పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ...





- నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ...
- ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు, నాయకులకు దిశా నిర్దేశం...

**కోవూరు అక్టోబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్)** కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరద బాధిత పునరాస కేంద్రాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు పరిశీలించారు. బాధితుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న 42 కుటుంబాలకు చెందిన 91 మందికి ఆమె భోజనం, పండ్లు, టూత్ పేస్టు, సబ్బులతో కూడిన కిట్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆదేశాలతో మొంథా తుఫాను విపత్తును ఎదుర్కొనేందుకు అధికారులు మరియు నాయకులు సమిష్టిగా కృషి చేస్తున్నారని చెప్పారు. అధికారులకు తోడుగా ఉంటూ ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో అండగా నిలుస్తున్న నాయకులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అభినందించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పెన్నా పరివాహక ప్రాంత గ్రామాలలోని కరకట్టలకు నిధులు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే చాలా చోట్ల మొదలయ్యాయన్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కావద్దని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి, ఇరిగేషన్ ఏఈ పెంచలయ్య, డెల్టా చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి ఎంపీటీసీ సునీల్ రెడ్డి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి బాధితులకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం

- బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కాశి నాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామంలో భారీ వర్షం కారణంగా ఎస్సీ కాలనీలో 30 కుటుంబాలకు చెందిన మట్టిమిద్దెలు,బోధ కొట్టాలు వర్షానికి ఇబ్బందులు పడడంతో విషయం తెలుసుకున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వారిని పునావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. సాయంత్రం ఆమె సామిశెట్టిపల్లి గ్రామానికి చేరుకొని స్వయంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.. వెంటనే బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కు ఫోన్ ద్వారా సమస్యను వివరించి వర్షం తగ్గిన వెంటనే బాధితులకు పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. అనంతరం బాధితులకు దుప్పట్లు, బిస్కెట్లు,వాటర్ బాటిల్లు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన మిద్దెలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి వర్షాలు తగ్గిన వెంటనే వారికి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వారికి కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తాము అన్ని విధాల అండగా ఉంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఆమె దృష్టికి వచ్చిన పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరించి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్ బంగారు



గురువిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ సగిలి వర ప్రసాద్, శ్రీనివాసరెడ్డి,పంగా రవీంద్రారెడ్డి, రోహిత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి, చిన్న రమణారెడ్డి గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండూరు చెరువులకు జలకళ

**బద్వేల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజవర్గం అట్లూరుమండలం కొండూరుగ్రామపరిధిలో గతకొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులన్నీ వర్షపు నీటితో జలకల సంతరించుకుంది. కొండూరు గ్రామంలోని యర్రచెరువు, నల్లకుంట చెరువులను తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి. తమ అనుచరులతో మంగళవారం పర్యవేక్షించారు. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని చెరువులలో అత్యధిక శాతం చెరువులన్నీ వర్షపు నీటితో నిండుకు న్నాయని కొన్ని చెరువులలో నీరు, అలుగులు పారుతున్నాయనీ ఇంకా కొన్ని చెరువులు పరే అవకాశం ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం చెరువులన్నీ ప్రతిష్టంగానే ఉన్నాయని ఎటువంటి సమస్యలు లేవని ఎప్పటికప్పుడు సచివాలయం సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు చెరువులను పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. మండలంలోని అన్ని చెరువులు పూర్తిగా నిండుకున్నాయని ఇలాగే వర్షం కురిస్తే చెరువులన్నీ కూడా దెబ్బతినే అవకాశం ఉన్నదని, ఈ వర్షపు నీటి వలన రైతాంగం హర్షం వ్యక్తపరుస్తున్నారని అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ పర్యవేక్షణలో సీనియర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి, వేముల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



## కలిగిరి మండలం లో మోంథా తుఫాన్ ఎఫెక్ట్ తో భారీ వర్షం.

కమ్మవారిపాలెం సమీపంలో ఉద్రుతంగా ప్రవహిస్తున్న వాగు.

కలిగిరి - నెల్లూరు ప్రధాన రహదారిపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం.



**కలిగిరి (ప్రజా జ్యోతి):అక్టోబర్ 28** కలిగిరి, మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పలుమార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కమ్మవారిపాలెం సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు. కలిగిరి - నెల్లూరు ప్రధాన రహదారిపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం. అలాగే కలిగిరి కొండాపురం రోడ్లోని చిన్న చెరువు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. కలిగిరి లోని పలు కాలనీలు, జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి నీరు వచ్చి చేరుతుండడంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంత భారీ వర్షాలు కురుస్తున్నా, పంచాయతీ అధికారులు మాత్రం ఏ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

## పునరావాస ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్.



**కలిగిరి (ప్రజా జ్యోతి):అక్టోబర్ 28** మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షాలు, చలి తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కలిగిరి మండల కేంద్రంలోని టోబాకో బోర్డు ఎస్టీ కాలనీలో ప్రజలకు దుప్పట్లు మరియు ఆహార పదార్థాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగిస్తాం.

## తుఫాన్ వర్షాలకు మునిగిన వడలి కాలనీ.



**పోడూరు, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వాలు వస్తున్న అదిగో రోడ్డు ఇదిగో రోడ్డు అని చెపుతున్నారే తప్ప పాలకులు కాలనీల ప్రజల వైపు చూడకుండా వారి పని వారే చేసుకుపోతున్నారని, తుఫాన్ సందర్భంగా సిపిఎం పార్టీ వడలి కార్యదర్శి ఆవుల శ్రీనివాస్ బాధితులను పలకరించగా గత ఆరేళ్లుగా ఎటువంటి సౌకర్యాలు లేక అనేది ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. రోడ్లు లేవు, డ్రైన్లు లేవు, త్రాగునీరు మాత్రం అంతంత మాత్రమే. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం వస్తే అంతా బాగుంటుందని అనుకున్న కాలనీవాసులకు నిరాశే ఎదురయిందన్నారు . రోడ్లు పూర్తిగా మునిగిపోయి ఇంటి నుండి బయటకు రాలేని దుస్థితి ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కనీస వసతులైన రోడ్లు, డ్రైన్లు, త్రాగునీరు అందించి సమస్యలు పరిష్కరించాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధి స్వామి అయ్యప్ప, తోట సాయి, మానే శ్రీనివాస్ , కాసాని సురేష్, ఆచంట పంచముఖి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ రోడ్డు ఆక్రమణ అక్రమ నిర్మాణం.. అధికారులు నిర్లక్ష్యం...



**గుంతకల్లు అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న సందులో ఓ వ్యక్తి మున్సిపాలిటీ రోడ్డును ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి ప్రదేశంలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణంపై అధికారులు మౌనం పాటించడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది.ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు.రోడ్డు ఇరుకవడంతో వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రహదారులపై ఇటువంటి ఆక్రమణలను వెంటనే తొలగించి, సంబంధితులపై చర్యలు తీసుకోవాలని నివాసితులు మున్సిపల్ కమిషనర్‌ను కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ ఏసిపి వివరణ మేరకు ఈ విషయం పూర్తిగా విచారించి ఎవరైతే మున్సిపాలిటీ రోడ్డుని ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టారో వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## తుఫాను భారీ వర్షాలతో అద్వానంగా నాగమ్మ కాలనీ.



**పోడూరు, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**తుఫానుకారణంగా భారీ వర్షాలతో ప్రభుత్వ కాలనీలో వర్షం నీటితో ఇళ్ళు మునుగుతున్నాయి. సిద్ధాంతం గ్రామం నాగమ్మ కాలనీలో ఇదే పరిస్థితి ఎదురైందని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్ధాంతం గ్రామ కార్యదర్శి కప్పల రత్నరాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ప్రభుత్వాలు పట్టించకోకపోవడంతో ప్రజలు అనేక అగచాట్లు పడుతున్నారని విమర్శించారు. తుఫాన్ ప్రాంతంలో పేదలను పలకరిస్తూ నాగమ్మ కాలనీకి వెళ్లడంతో ప్రజలు అనేక సమస్యలు ఏకరువు పెట్టారు. గత ఆరేళ్లుగా కాలనీ వైపు ప్రజాప్రతినిధులు, అధికారులు కన్నెత్తి చూడలేదని వాపోయారు. సుమారు150 మందికి ఇచ్చిన కాలనీలో నివసిస్తున్న వారికి రోడ్లు గాని, తాగునీరు గాని కనీస సదుపాయాలు లేక వర్షాకాలంలో కాలనీ మునిగిపోతున్నా పట్టించుకున్న నాధుడు లేరు అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రాంబాబు, కొమ్మన అచ్యుతానందం, పోలనాటి వెంకట్రావు, నక్క సత్యనారాయణ, తానేటి మందులు, పులిని సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు మండలంలో మొంథా తుఫాన్ ప్రభావం

- రామదాసు చెరువుకు గండి
- ఘటనా స్థలానికి చేరుకున్న ఎంపిడిఓ వాసుదేవ రావు,తహసీల్దార్ వెంకటేష్
- 200 ఇసుక బస్తాలతో గండిని పూడ్చిన అధికారులు
- రెల్లిగడ్డ లో పెరిగిన వరద ప్రవాహం
- పొందూరు ,సంతకవిటి మండలాల మధ్య రాకపోకలను నిలిపివేసిన ఎస్. ఐ సత్యన్నారాయణ





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండలం కనిమెట్ట పంచాయతీ రామదాసుపురం చెరువు గండి పడింది. భారీ గండి పడటంతో గ్రామ విఆర్వో , గ్రామస్తులు అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ తక్షణమే గండిని పూడ్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల , ఎంపిడిఓ వాసుదేవ రావు ,ఇరిగేషన్ ఏ.ఈ పంచాయతీ కార్యదర్శి పొన్నాడ నరసింహ నాయుడు , శ్రీనురెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చెరువు నుండి నీరు బయటకు వచ్చే లోగానే 200 ఇసుక బస్తాలతో గండిని పూడ్చడంతో ప్రమాదం తప్పింది. రెల్లిగడ్డ లో పెరిగిన వరద ప్రవాహం : భారీ వర్షాలతో రెల్లిగడ్డ లో వరద ప్రవాహం భారీగానే పెరిగింది. లైదాం వద్ద వరద నీరు బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తోండటంతో స్థానిక ఎస్.ఐ సత్యన్నారాయణ సిబ్బందితో బ్రిడ్జి పై నుండి రాకపోకలు నిలిపివేశారు. దీంతో పొందూరు, సంతకవిటి మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# మొంథా తుఫాను తీరం దాటి సమయంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

. ఎమ్మెల్యే పితాని.

**పోదూరు, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**మెంథా తుఫాన్ తీరం దాటే సమయంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథ తుఫాను తూర్పుగోదావరి జిల్లా కాకినాడ- మచిలీపట్నం మధ్యలో మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఆయన కోరారు. మంగళవారం మధ్యాహ్నం మీడియాతో ఆయన మాట్లాడారు బంగాళాఖాతంలో ఏర్పడినమొంథ తుఫాన్ మరింత బలపడి భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. అవసరమైతే తప్ప ఏ ఒక్కరు బయటికి రావద్దని భారీ వృక్షాలు, శిథిలమైన భవనాల కింద తలదాచుకోవద్దని కోరారు. భారీవర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.ప్రతీ గ్రామంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని చెప్పారు.తుఫాను ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపట్టిన జిల్లా అధికారులు తోపాటు కూటమి నాయకులు సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అత్యవసర కంట్రోల్ రూమ్112 అత్యవసర సర్వీస్ నెంబర్ కు ఫోన్ చేయాలని



మండల తాసిల్దార్ కేంద్రంలో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజల ఎవరు ఆందోళన చెందవద్దునని సహాయక చర్యలు అందించేందుకు ప్రభుత్వం అధికారులు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# దుత్తలూరు వాగులకు పోటెత్తిన వరద...

వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు విజ్ఞప్తి....

**దుత్తలూరు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి )డీ ప్రసాద్** మోంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి అత్యవసరమైతే తప్ప ఎవ్వరు బయటకి రాకండి తుఫాను హెచ్చరికలు దుత్తలూరు మండలం లో విస్తారం గా వర్షం కురుస్తుండడం వలన ముత్తరాసుపల్లి ఎరుకొల్లు రెండు గ్రామాలకు వాగుల వరద నీరు పోటెత్తింది ఆ రెండు వాగులను మండల అధికారులు తహసిల్దార్ నాగరాజు ఎం పి డీ ఓ ఎసై ఆదిలక్ష్మి పరిశీలించారు వారు మాట్లాడుతూ వర్షాల పట్ల మండల ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు అత్యవసర సమయంలో తప్పితే ప్రజలు ఎవ్వరు బయటకి రావద్దని ఈ సందర్భంగా వారు కోరారు. విస్తారం గా కురుస్తున్న వర్షాలు తొ పాడి రైతులు, అన్నదాతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలందరు ధృఢమైన భవనాలలో ఉండాలని పెచ్చులూడి న స్లాబ్ లు ఇతర గుడిసెలు లోతట్టు ఉండవద్దు అన్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు. రెవిన్యూ,విద్యుత్, పోలీస్,



అగ్నిమాపక సిబ్బంది, అప్రమత్తంగా ఉంటుందని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# బుగ్గవంక డ్యామ్ లో నీటి నిల్వ పరిశీలించిన కలెక్టర్ కమిషనర్ అధికారులకు కీలక ఆదేశాలు.....

**చింతకొమ్మ దిన్నె అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ మంగళవరం తుఫాను పరిస్థితులను పరిశీలించేందుకు బుగ్గవంక డ్యామ్ మరియు ఊటుకూరు చెరువును సందర్శించారు.మొదట కలెక్టర్, కమిషనర్ ఊటుకూరు చెరువును ఇరిగేషన్ డిప్యూటీ ఇ.ఇ. శ్రీ జగదీశ్, కార్పొరేషన్ ఇ.ఇ. శ్రీ విజయ్ కుమార్ రెడ్డి మరియు ఇతర సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువులోని నీటి నిల్వ స్థితి, ఎక్కడైనా గండి పడే పరిస్థితులు ఉన్నాయా అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. చెరువు దిగువన నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువుకు అనుసంధానంగా ఉన్న కాలువలను శుభ్రపరచి, నీటి



పారుదలకి ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.తరువాత కమిషనర్ కడప రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ జాన్ ఇర్విన్, ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్, ఐఏఎస్ గారి ఆధ్వర్యంలో




జరిగిన బుగ్గవంక డ్యామ్ సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యామ్‌లోని నీటి నిల్వ స్థితి, విడుదల చేసే నీటి పరిమాణంపై సమగ్ర సమాచారం సేకరించారు.కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అత్యవసర పరిస్థితులు తప్ప ఇళ్ల నుండి బయటకు రాకూడదని సూచించారు.

# మొంథా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు ఎమ్మెల్యే ముప్పిడి







**తాళ్లపూడి, అక్టోబర్28,ప్రజాజ్యోతి న్యూస్** మొంథా తుఫాన్ వలన ప్రజలు ఇబ్బందికి గురి కాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని ఏర్పాట్లు చేశామని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట, గజ్జరం, ప్రక్కిలంక తదితర ప్రాంతాలలో మంగళవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను తీవ్ర స్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు అంతేకాకుండా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న మరియు పాతబడిన నివాసాలలో ఎవరైనా ఉంటే వారిని సురక్షిత ప్రాంతాలకుతరలించాలన్నారు.రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రమాదాలను ముందస్తుగా అంచనా వేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు స్థానిక నాయకుల సహకారంతో సహాయ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మండలంలో ఎక్కడైనా వరద ప్రభావం సంభవిస్తే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నదేవరపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థుల భోజనశాలను మరియు స్కూల్ ఆవరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. అదే విధంగా గజ్జరం లో ఉన్న కొత్త చెరువును ఆయన పరిశీలించారు. అనంతరం ప్రక్కిలంక సబ్ స్టేషన్ ఏ. ఈ. శ్రీనివాస్ తో మాట్లాడుతూ తుఫాన్ వల్ల ఈదురు గాలులు వీచే సందర్భంలో అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ కి అంతరాయం సంభవిస్తే ప్రత్యామ్నాయం గా చేపట్టే చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో తాహసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీవో వేణుగోపా ల్ రెడ్డి, వైద్యాధికారులు, నాయకులు నామన. పరమేశ్వరరావు, కొటారు. వెంకట్రావు, టిడిపి మండల అధ్యక్షుడుసిద్ధా. దుర్గాప్రసాద్, ాకర్ల.వంశీ, దండమూడి. శేషు, కొప్పాక. కోట్నిస్, ముళ్ళపూడి. రామచంద్రం, చెవ్వూరి. బంగార్రాజు, కొర్లపాటి. లక్ష్మణరావు, కూచిపూడి .గణపతి ,చెవ్వూరి. రాము, పలుపంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## సిఎన్ఆర్ నర్సింగ్ హెూమ్ సీజ్డ్



**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక సి యన్ ఆర్ నర్సింగ్ హెూమ్ నందలి నేహా స్కాన్ సెంటర్ ను సీజ్ చేస్తున్న ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా గీత మరియు డెమో భారతి గార్లు, వారు మాట్లాడుతూ ఫిర్యాదుదారుడు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఆర్ యం పి క్లినిక్ నకు స్కానింగ్ మిషన్ తీసుకెళ్లినట్లు విచారణ లో వెళ్ళడైనా కారణంగా చట్టరీత్యా స్కాన్ మిషన్ బయటికి తీసుకెళ్ళకూడదు కావున స్కానింగ్ మిషన్ సీజ్ చేసి జిల్లా కార్యాలయంనకు తీసుకెళ్తున్నామని, ఎవ్వరైనా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం స్కానింగ్ మిషన్ ను రిజిస్టర్డ్ సెంటర్ లో ఉపయోగించాలని అలాగే లింగ నిర్ధారణ చెప్పిన వారిని చట్ట రీత్యా కఠిన శిక్షలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, మరియకుమారి, కన్సల్టెంట్ పాలేశ్వర రావ్ పాల్గొన్నారు.

## చుంచులూరు గ్రామంలో మూగజీవానికి ఉపకార గ్రూప్ ప్రాణాధారంగా....




**మద్రిపాడు అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** చుంచులూరు గ్రామం, మద్రిపాడు మండలం. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రెండు రోజులుగా వర్షంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గోమాతకు ఉపకార గ్రూప్ సభ్యులు వెంటనే స్పందించి ప్రాణరక్షణ చేశారు. ప్రమాదంలో గోమాత కాలు పూర్తిగా విరిగిపోయినట్లు తెలిసింది సమాచారం అందుకున్న వెంటనే ఉపకార టీం సంఘటనా స్థలానికి చేరుకుని ముందుగా రోడ్డుపై పడిఉన్న గోమాతను పక్కకు తరలించి సురక్షితంగా ఉంచారు. 1962 పశు అంబులెన్స్ సహాయంతో గోమాతను మరొక ప్రదేశానికి మార్చారు. మొంథా తుఫాన్, నిరంతర వర్షాలు లెక్కచేయకుండా వెటర్నరీ డాక్టర్ శివ, కిరణ్ నాలుగు గంటలపాటు చికిత్స అందించి గోమాతకు ఉపశమనం కల్పించారు. మూగజీవులకు ప్రమాదం చోటుచేసుకుంటే వెంటనే 1962 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఉపకార గ్రూప్ సూచించింది.ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అభినందించి ఉపకార గ్రూప్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## పోక్సో ముద్దాయికి జీవిత ఖైదు, 2500 జరిమానా



**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మైనర్ బాలిక ను అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, జైలు శిక్ష, 2500 జరిమానా ను పోక్సో కోర్టు ఇంచార్జ్ జడ్జి, 3వ అడిషనల్ జడ్జి ప్రవీణ్ కుమార్ మంగళవారం విధించారు. ప్రొద్దుటూర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 2018 లో వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని నడింపల్లికి చెందిన షేక్ సున్నంబట్టి జలాలుద్దీన్ అలియాస్ జలాల్, 16 సంవత్సరాల మైనరు బాలికను మభ్యపెట్టి అత్యాచారం చేసినందున బాలిక గర్భవతి అయి ఒక ఆడబిడ్డ పుట్టినందున మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వన్ టౌన్ ఎస్సై నారాయణ యాదవ్ కేసు నమోదు చేయగా, అప్పటి డీఎస్పీ లు కొల్లి శ్రీనివాసరావు, లోసారి సుధాకర్ విచారణ చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, స్పెషల్ అడిషనల్ పిపి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేశారు. కాగా ఇందుకు కృషి చేసిన ఇప్పటి డిఎస్పీ భావన ప్రస్తుత వన్ టౌన్ సి.ఐ తిమ్మా రెడ్డి, కోర్ట్ మానిటరింగ్ ఏ.ఎస్.ఐ ఎ.నాగేంద్ర, ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాజశేఖర్ లను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

## తప్పిన పెనుప్రమాదం.

**కొబ్బరిచెట్టు విరిగిపడటంతో , రోడ్డుపై పడిన విద్యుత్ స్తంబాలు.**



**పోదూరు, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**కొబ్బరిచెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ స్తంబాలు రోడ్డుపై పడి పెనుప్రమాదం తప్పిందని రావిపాడు గ్రామస్తులు వాపోయారు. పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం రావిగొప్పు లో ఈసంఘటన మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మొంథా తుఫాను ప్రభావంతో వేస్తున్న బలమైన ఈదురుగాలుల ధాటికి పోదూరు మండలంలోని రావిగొప్పు-రావిపాడు రహదారి మార్గంలో కొబ్బరి చెట్టు విద్యుత్ తీగలపై పడటంతో రెండు స్తంభాలు కూడా రోడ్డుపై విరిగిపడ్డాయి. ఆ సమయంలో రోడ్డుపై ఎవరు లేకపోవడంతో పాటు విద్యుత్ కూడా నిలిపివేసి ఉండడంతో ప్రమాదం తప్పింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఆగ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది హుటాహుటిన వచ్చి సహాయక చర్యలు చేపట్టి విరిగిన కొబ్బరి చెట్టు, విద్యుత్ స్తంబాలు తొలగించారు. దీనితో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .

## పెన్నానది ని పరిశీలించిన ఆర్డీవో, తహసీల్దార్



**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మొంథా తుపాన్, మండలంలోని రామేశ్వరంలో వున్న పెన్నా నదికి 5000 క్యూసిక్ నీరు మైలవరం నుండి సోమవారం వదిలిన కారణంగా మంగళవారం జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, తహసీల్దార్ గంగయ్య మండలంలోని రామేశ్వరం, చౌడూరు గ్రామాలలో పెన్నా నదిని పరిశీలించారు. ఈ నేపథ్యంలో నది పరివాహక ప్రాంతంలో ప్రజలు జాగ్రత్తగా వుండాలని, నది వద్దకు వెళ్లరాదని సూచించారు. ప్రొద్దుటూరు నుండి ఆర్టీపిపి కి వెళ్ళు దారి పైకి నీరు వచ్చె వారు జాగ్రత్తగా ప్రయాణించాలని తెలిపారు.

# నష్టపోయిన ప్రతి బాధితులకు పక్కా ఇండ్లు నిర్మిస్తాం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం కాశి నాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామంలో భారీ వర్షం కారణంగా ఎస్సీ కాలనీలో 30 కుటుంబాలకు చెందిన మట్టిమిద్దెలు,బోధ కొట్టాలు వర్షానికి దెబ్బతిని ఇబ్బందులు పడడంతో విషయం తెలుసుకున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. సాయంత్రం ఆమె సావి శెట్టిపల్లి గ్రామానికి చేరుకొని స్వయంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.. వెంటనే బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కు ఫోన్ ద్వారా సమస్యను వివరించి వర్షం తగ్గిన వెంటనే బాధితులకు పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. అనంతరం బాధితులకు దుప్పట్లు, బిస్కెట్లు,వాటర్ బాటిల్లు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన మిద్దెలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి వర్షాలు తగ్గిన వెంటనే వారికి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వారికి కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తాము అన్ని విధాల అండగా ఉంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఆమె దృష్టికి వచ్చిన పలు సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరించి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్



బంగారు గురువిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ సగిలి వర ప్రసాద్, శ్రీనివాసరెడ్డి,పంగా రవీంద్రారెడ్డి, రోహిత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, చిన్న రమణారెడ్డి గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావం.. స్తంభించిన జనజీవనం.







మొంథా ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షం

ఈదురు గాలులతో కూలుతున్న వృక్షాలు

**ప్రజాజ్యోతి (పశ్చిమగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, అక్టోబర్ 28 :** మొంథా తుఫాను ప్రభావం రెండు రోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. ఈదురుగాలి బీభత్సం వెడతెరిపిలేని వర్షంతో జనజీవనం స్తంభించింది. పోడూరు వర్షాలకు చెట్లు నేలకొరిగాయి. దీంతో విద్యుత్తు సరఫరా అంతరాయం కలిగింది. మండలంలో వరి చేలు నేలకొరిగాయి మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో తుఫాను ప్రభావం కారణంగా ఈదురు గాలులు, భారీ వర్షం జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. విద్యుత్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పలుచోట్ల కూలిపోయిన వృక్షాలను తొలగిస్తూ సహాయ చర్యల్లో పాల్గొన్నారు. కూలుతున్న వృక్షాలు.. నేలకొరిగిన చేలు.. మొంథా తుఫాను ప్రభావంతో పోడూరు మండలంలో పలు ప్రాంతాల్లో వృక్షాలు నేల వాలుతున్నాయి. జిన్నూరు పెద్దపేట అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఒక వృక్షం కూలి పోవడంతో స్పందించిన సచివాలయ ఉద్యోగులు విద్యుత్ సిబ్బంది స్థానిక టిడిపి నాయకులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పెనుమదంలో తాటే కిల్లు అదాకి పడవద్దు అంటూ సహాయక చర్యలు టిడిపి నాయకులు చేపట్టారు. మట్టపర్రులో చెట్టు కొమ్మలను తొలగించి సహాయక చర్యలను గ్రామ సర్పంచి దొమ్మేటి పురుషోత్తం, టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి చేపట్టారు. మండలంలో 16 గ్రామాల్లో వరి చేలు నేలకొరిగాయి.మరి కొద్ది రోజుల్లో కోతలు సమయం వచ్చిన నేపథ్యంలో చేతికి అంది వచ్చిన పంట నేలపాలు అయిందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# మొంథ తుఫాన్ నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే కాకర్ల.







నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల అధికారులు, కూటమి శ్రేణులకు తగు ఆదేశాలు.
భారీ వర్షంలోనూ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటనలు చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..
పలుచోట్ల వరద బాధితులకు దుప్పట్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల..

**ఉదయగిరి అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ ప్రభావంతో ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాలు తీవ్రమైన వర్షాలు, బలమైన ఈదురు గాలులు, తీవ్ర చలిగాలుల పరిస్థితుల్లో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు ముందుకు వచ్చి, స్వయంగా వరద బాధిత ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఆయన ఉదయగిరి మండలంలోని బిజ్జంపల్లి గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, అక్కడ తాత్కాలికంగా ఆశ్రయం పొందిన బాధిత కుటుంబాలతో మాట్లాడారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. చలి కారణంగా ఇబ్బంది పడుతున్న 50 కుటుంబాలకు పైగా తక్షణ సాయంగా ఆయన స్వయంగా దుప్పట్లు, పండ్లు, తినుబండారాలు, తాగునీటి బాటిళ్లు పంపిణీ చేశారు.ప్రజల సంక్షేమమే తన ప్రాధాన్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సాయం అందించేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారి ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఆయన స్థానిక అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది చలిని దృష్టిలో ఉంచుకుని పునరావాస కేంద్రాలలో తగిన వసతి, వైద్య సదుపాయాలు, నీరు, ఆహార పదార్థాలు నిరంతరం అందించాలంటూ సూచించారు.

# ఎలాంటి పరిస్థితులకైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

అధికారులకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచన



**వెంకటగిరి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో వెంకటగిరి నియోజకవర్గంలో ఏర్పడిన పరిస్థితులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం అధికారులు తో ఫోన్ ద్వారా సమీక్షించారు. తుఫాను కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. "ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి," అని ఎమ్మెల్యే రామకృష్ణ అధికారులకు స్పష్టం చేశారు. తుఫాను పురోగతిని ఎప్పటికప్పుడు అంచనా వేసి, అవసరమైన చోట సహాయక చర్యలు తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు అంతరాయం లేకుండా కొనసాగేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచి, ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సహాయక బృందాలు వేగంగా స్పందించాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక అధికారులతో కలిసి ప్రజలకు సహాయం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. కాశీ యాత్రలో ఉన్న రామకృష్ణ గారు అక్కడి నుంచే అధికారులతో నిరంతరం ఫోన్ ద్వారా సమన్వయం చేస్తున్నారు. "ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేయబడుతున్నాయి," అని ఆయన తెలియజేశారు తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామ స్థాయిలో పరిస్థితులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## అన్ని పాఠశాల యాజమాన్యములకు కడప జిల్లా డీఈవో సూచనలు

**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్, కడప జిల్లా ప్రతినిధి** వై యస్ ఆర్ కడప జిల్లా ఉప విద్యాశాఖాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు మరియు అన్ని యాజమాన్యముల ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ముఖ్య విజ్ఞప్తి వాతావరణ శాఖ "మొంథా " తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వై యస్ ఆర్ కడప జిల్లా గౌరవ కలెక్టర్ వారి ఆదేశములు మేరకు జిల్లా నందుగల అన్ని యాజమాన్య మరియు అన్ని కేటగిరీల పాఠశాలలకు రేపు అనగా 29.10.2025 ( అనగా బుధవారం) సెలవు ప్రకటించడం అయినది. ఎవరైనా స్టడీ క్లాసుల పేరుతో కానీ, అదనపు తరగతుల పేరుతో కానీ పాఠశాల నిర్వహించిన ఎడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని తెలియజేయ వలసినదిగా గౌరవ కలెక్టర్ వారు ఆదేశించేయున్నారు. ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలను ఇంటి వద్ద సురక్షితంగా ఉంచి, బయటకు పంపకుండా జాగ్రత్త వహించవలసినదిగా వివిధ శాఖల సమన్వయంతో తగు సూచనలను అందించగలరు. జిల్లా విద్యాశాఖ అధికారి, వై యస్ ఆర్ కడప జిల్లా.

## మోంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై రామకృష్ణ



**బద్వేల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తుఫాను ప్రభావం కారణంగా అట్లూరు మండల వ్యాప్తంగా భారీ వర్షాలు, గాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అట్లూరు ఎస్సై రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున సగిలేరు నది మరియు సోమశిల వెనుక జలాల పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటల దగ్గరికి ఎవరూ వెళ్లరాదని, ఆదివారం సగిలేరు నదిలో బోడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ కాళ్లు కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలోకి మునిగిపోయి మరణించడం జరిగిన సంఘటన తన మనసును ఎంతో కలిచివేసిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు సురక్షిత ప్రదేశాల్లోనే ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే అట్లూరు పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్సై రామకృష్ణ తెలియజేశారు.

## తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రంలో ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేసిన జోగాడ.



**పోడూరు, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** మోంథు తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో పునరావాస కేంద్రాన్ని సందర్శి... లోతత్తు ప్రాంతంలో నుండి వచ్చి చింతపర్రు గ్రామంలో ఉన్న హైస్కూల్లో గల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాహుల్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు మంగళవారం దుప్పట్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్ది రాజు ,వార్డు మెంబర్లు సిర్రా రవి బాబు, చల్లా సాంబయ్య, గుమ్మాపు నాగేశ్వరరావు, సాదె జయరాజు,మేకా రాంబాబు, అందే త్రినాధ్, కొండేటి గాంధీ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ ని కలిసిన.....


జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌లి



**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల జిల్లాలో జరిగిన పరిణామాలన్నీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా పరిశీలిస్తున్నారని జనసేన నాయకులు,జన సైనికులు వీర మహిళలు సంయమనం పాటించి అధ్యక్షుల వారి నిర్ణయానికి వేచి ఉండాల్సిందిగా తెలిపారు. తొందరపడి ఎటువంటి స్టేట్మెంట్లు ఇవ్వవద్దని జనసేన పార్టీ బలోపేతానికి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు స్వయంగా పూనుకున్నారని వారు తెలిపారు.

## ప్రజలు ధైర్యంగా ఉండాలి:

ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్.



**ఆచంట అక్టోబర్ 28 ప్రజాజ్యోతి బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ప్రభావం ఉన్నప్పటికీ యంత్రాంగం అండగా ఉంటున్నందున ప్రజలు ముఖ్యంగా పునరావాస శిబిరాలలో ఉన్న వారు ధైర్యంగా ఉండాలని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సూచించారు.మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ స్థాయి తుఫాన్ ప్రత్యేక అధికారులు,సెక్రెటరీ లు , వి ఆర్ ఓ లకు సమీక్షా సమావేశం నిర్వహించి అన్ని జాగ్రత్తలు సూచనలు విపత్కర సమయంలో ఎలా స్పందించాలి అనే అంశాలు క్షుణ్ణంగా తెలియజేసారు.అనంతరం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ భీమలాపురం జిల్లా పరిషత్ పాఠశాల లో ఏర్పాటు చేసిన పునవరవాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రభుత్వం, యంత్రాంగం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.అక్కడి వైద్య శిబిరం ,పారిశుద్యం, త్రాగునీటి వసతులు పరిశీలించి సెక్రెటరీకి పలు సుసనలు అందించారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ సి ఐ ఆర్ వివేక్ కుమార్, ఆచంట ఎస్ ఐ వెంకట రమణ ఆచంట డిప్యూటీ తహశీల్దార్ సోమేశ్వర రావు, సర్పంచ్ మాధవ,ఈఓ ఆర్డీ కె బులి సూరన్న ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కడప జిల్లా కలెక్టర్ అధికారులకు తగు సూచనలు

**అక్టోబర్ 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** "మొంథా తుఫాన్" నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిమట్టంపై అప్రమత్తంగా ఉంటూ సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. "మొంథా తుఫాను" పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన సహాయక చర్యలు, సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, అత్యవసర సహాయక చర్యలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా జిల్లాలో అన్ని నదులు, రిజర్వాయర్లలో నీటి మట్టం పెరిగిందని, ఇంకా వరదనీరు పెరిగే అవకాశాలు ఉండడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం అన్ని ప్రాజెక్టులకు అధికంగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అక్కడి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులకు గండ్లు పడకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా రిజర్వాయర్లు, చెరువులు, నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పరిస్థితులను బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన సహాయక చర్యలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా కంట్రోల్ రూములు, తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వరద సహాయక చర్యల కోసం ప్రత్యేక రక్షణ సిబ్బంది, రెస్క్యూ టీము, ఫైర్ సిబ్బంది, బోట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే జనరేటర్లు, త్రాగునీటి ప్యాకెట్లు, ఆహార ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు మొదలుకొని నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి, సిబ్బంది వారి వారి ప్రధాన కార్యాలయాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అన్ని రెవెన్యూ డివిజన్లలో పోలీసు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీములు అందుబాటులో ఉండాలని చెప్పారు. అత్యవసర సహాయ సమాచార నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌తో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ నెంబర్లను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను అప్రమత్తం



చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# సర్పంచ్ మాధవరావుకి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ప్రజలు.

**ఆచంట అక్టోబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా,ఆచంట మండలం,భీమలాపురం గ్రామం సర్పంచ్ మాధవరావు సొరవతో ఆచంట మండలంలో ఎక్కడా ప్రత్యేకించి ఇవ్వనటువంటి పునరావాస కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశానుసారం, తాసిల్దార్ కనకరాజు సహకారంతో భీమలాపురం గ్రామంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ మాధవరావు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలను సర్పంచ్ మాధవరావు వివరిస్తూ, మొంతు తుఫాను ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో నదీ పరివాహక గ్రామం అయినటువంటి భీమలాపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గమనించి వెంటనే నియోజకవర్గ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ను కలిసి తమ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించామని,ఆయన ఉదార స్వభావంతో వెంటనే ఆదేశాలను జారీ చేసి భీమలాపురం గ్రామంలో పునరావాసం కేంద్రం ఏర్పాటుకు అవకాశం కల్పించారని అందుకు ఎమ్మెల్యే పీతానికి తన మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని



అన్నారు.అలాగే తాసిల్దార్ కనకరాజు, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శుల సహకారం కూడా మరువలేనిదని పేర్కొన్నారు.ఈ పునరావాస కేంద్రాల్లో 50 కుటుంబాలకు సంబంధించిన వారు సుమారు 150 మంది ఆశ్రయం పొందుతున్నారని, ప్రభుత్వం సహకారంతో వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేశామని తెలియజేశారు. కాగా భీమలాపురం గ్రామానికి ప్రత్యేక పునరావాస కేంద్రాన్ని తీసుకురావడంలో కీలకపాత్ర వహించిన సర్పంచ్ మాధవరావుకి తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గ్రామ ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేయడం విశేషం.

# ధైర్యంగా ఉండండి అండగా ఉంటా..







**వరద బాధితులకు కొండంత అండనిచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**పునరావాస కేంద్రాలను, సందర్శించిన బాధితులకు ఆహారం దుప్పట్లు మంచినీరు అందించిన ఎమ్మెల్యే కాకర్లసురేష్..**

**ఉదయగిరి అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ ను దృష్టిలో ఉంచుకొని, నియోజకవర్గంలోని అన్ని పంచాయితీ మండల కేంద్రాల్లో పునరావాస కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం నుండి కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాంత ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించారు. ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ మంగళవారం ఉదయం నుండి సుడిగాలి పర్యటన చేస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. ఉదయగిరి మరియు కలిగిరిలో ఉన్న పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల తలెత్తకుండా ఆహారం, తిను బండరాలు, దుప్పట్లు మంచినీరు బాటిల్స్ ను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ చేతుల మీదుగా అందజేశారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని తెలిపారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా టిడిపి నాయకత్వం గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఎక్కడికి అక్కడ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఏదైనా సమస్య తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. వారు అందుబాటులోకి రాని సమయంలో తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. బుధవారం కూడా భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. వాగులు వంకలు చెరువులు పొంగి పొర్లుతున్నందున ఎవరు ఇంటి వద్ద నుండి బయటకు రావద్దని ప్రమాదాలకు గురికావద్దని తెలియజేశారు. కొండాపురం మండలంలోని కొమ్ము పాలెం గ్రామంలో ఇల్లల్లోకి నీరు చేరడం తో టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష వారిని పునరావాస కేంద్రాలకు తరలించి, ఆహారం దుప్పట్లు ,మంచినీరు అందించడం జరిగిందని తెలిపారు. కలిగిరి మండలం రావులకొల్లు ఎస్టి కాలనీ లోనికి వరద నీరు రావడంతో స్థానిక సర్పంచి వెంగప నాయుడు వారిని పునరావాస కేంద్రాలకు తరలించి, దుప్పట్లు ఆహారం మంచినీరు అందించడం జరిగింది. ఉదయగిరి మండలం బిజ్జం గ్రామంలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో ఏర్పాటుచేసిన పునారవాస కేంద్రాలను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. వారికి సదుపాయాలను ఏర్పాటు చేయడంతో పాటు ఆహారం, దుప్పట్లు, మంచినీరు అందించారు. కూటమి నాయకులు, ప్రజలకు రక్షణ కల్పిస్తూ, ఇబ్బందులు తలెత్తితే అక్కున చేర్చుకొని కష్టకాలంలో కొండంతనిస్తున్నారు. పోలీస్ ,రెవెన్యూ, ప్రజా పరిషత్, పంచాయితీ, విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది, వైద్యులు, అప్రమత్తంగా ఉండి ప్రజలకు సదుపాయాలను కల్పించడంతోపాటు, ఆహారం, మంచినీరు, రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఆదేశాలు ఇచ్చారు. భారీ వర్షం లో కూడా ఎమ్మెల్యే అన్ని ప్రాంతాలను సందర్శిస్తూ ప్రజలకు రక్షణ కల్పిస్తున్న తీరును నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ వెంట వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, కలిగిరి మండలం కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్, సిహెచ్ బయన్న, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## మొంథా తుపానుపై అప్రమత్తం బాపట్లలో సిసోడియా పర్యటన


**బాపట్ల అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి, ఏపీ చేనేత, జోలి శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా సూచించారు. మంగళవారం ఆయన బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా హైదరిపేటలోని నల్లమడ కాల్వను పరిశీలించారు. కాల్వ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పరివాహక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల ప్రాణాలకు, పశువులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని సిసోడియా పేర్కొన్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.తుపాను పరిస్థితుల్లో అధికారులు చక్కని ప్రణాళికతో ముందుకు సాగుతున్నందుకు ఆయన అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ తుపాను కారణంగా సమగ్ర ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టామని. జిల్లాలో 30 ప్రధాన, 42 మధ్యస్థ కాల్వలు ఉండగా, వాటి పరిధిలోని 103 గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 440 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, 6,664 మందికి ఆశ్రయం



కల్పించామన్నారు. ఆశ్రయం పొందుతున్న వారికి ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వివరించారు.జిల్లాలో నల్లమడ, తుంగభద్ర కాల్వల పరివాహక ప్రాంతాలను కూడా సిసోడియా పరిశీలించగా, పరిస్థితులపై సమగ్ర నివేదికను కలెక్టర్ అందజేశారు.ఆయన వెంట జల వనరుల శాఖ అధికారి అబూతలీమ్, జెఈ సునీత తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

ఎస్ఐ శివకృష్ణా రెడ్డి



**సీతారామపురం అక్టోబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ దృష్ట్యా ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శివ కృష్ణారెడ్డి సూచించారు.రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితుల కోసం చార్జింగ్ లైట్లు, కొవ్వొత్తులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు, విద్యుత్ బోర్డు ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. మండలంలోని దేవమ్మ చెరువు మరియు సిద్దేశ్వరం ఆలయానికి వెళ్లే మార్గంలో ఉన్న వాగులను, చెరువులను పరిశీలించారు.గ్రామాల్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన పక్షంలో వెంటనే స్పందించేందుకు అదికారులు సిద్దంగా ఉన్నారని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం మరియు పోలీస్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని అన్నారు.లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిస్తామని తెలిపారు.

## మర్రిపాడు మండలంలో బొగ్గేరు వాగు ఉధృతి...

**మర్రిపాడు అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)**



నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పరిధిలోని సన్నువారిపల్లి, ఇర్లపాడు గ్రామాల మధ్య ఉన్న కల్వర్ట్ బ్రిడ్జిలపై బొగ్గేరు వాగు నీరు ప్రవహిస్తోంది. రాత్రి సమయంలో వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో స్థానిక పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. బొగ్గేరు వాగు నీరు పెరుగుతున్న దృష్ట్యా సన్నువారిపల్లె గ్రామ కల్వర్ట్ బ్రిడ్జిపై వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రమాదాలు జరగకుండా బ్రిడ్జి రెండు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేసి ఎవరూ దాటకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.రాత్రివేళలలో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రాణ భద్రత కోసం ప్రయాణాలు నిలిపివేయాలని ఎస్సై శ్రీనివాసరావు సూచించారు.ఉదయగిరి నుంచి తిరుపతి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో, కృష్ణాపురంసింగనపల్లి నాయుడుపల్లిచుంచులూరు మార్గం ద్వారా నేషనల్ హైవే చేరి ప్రయాణాలు కొనసాగించాలని వాహనదారులకు సూచించారు.స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు రాకపోకలు చేయవద్దని పోలీసులు కోరుతున్నారు.

## ఎయస్ పేట మండలం పొంగిపొర్లుతున్న వాగులు చెరువులు ..



**అనుపసముద్రం పేట అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** కావలి యడవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మొంథా తుఫాన్ వలన వచ్చిన వర్షాల వలన గ్రామంలోని కొండప్ప నాయుడు చెరువు , మోగళ్ళ చెరువు మరియు నెమళ్ళ వాగు ఊట చెరువులు నిండు కుండల ఉండటం వలన ముందు చర్యల భాగముగా యస్ సి కాలనీ వద్ద ఊరిలోకి నీరు రాకుండా కట్టలు వెయ్యటం జరిగినది మరియు మిగతా చెరువు కట్టలు బలహీనంగా ఉన్నవి .. వాటిని పర్యవేక్షణ ఎప్పటికీ అప్పుడూ చేస్తూ తగు చర్యలు తీసుకోవడం జరిగినది.. కావలి యడవల్లి లోని చేనేత కార్మికులు నివాసం ఉంటున్న కాలనీలో వారికి సంబంధించిన 150 కుటుంబాలు గుంట మగ్గాలలోకి వర్షపు నీరు వచియున్నందున వారికి చేనేత పని చేసుకుని జీవనం సాగించుటకు వీలుపడదని వారు విన్నపించుకున్నారు.. వారి నివాసములకు మాల్యాద్రి నాయుడు గారు, గ్రామ సర్పంచ్ గారు మరియు సచివాలయం సిబ్బంది వెళ్ళినారు ... వారి సమస్యను గౌరవ దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ మంత్రి గారు అయిన ఆనం రామనారాయణ రెడ్డి గారి దృష్టికి తీసుకుని వెళ్తామని మాల్యాద్రి నాయుడు గారు హామీ ఇచ్చినారు.

## చెన్నంపల్లి చెరువును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ తో రాష్ట్రంలో భారీ వరదల వర్షాలతో బీభత్సం సృష్టిస్తుంది. బద్వేల్ నియోజకవర్గం లో కురిసిన వర్షంతో చెన్నంపల్లి చెరువుకు భారీగా వరద నీరు చేరుతుండడంతో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మంగళవారం నాడు ఇరిగేషన్ అధికారులు, బద్వేల్ ఎమ్మార్వో తో కలిసి చెన్నంపల్లి చెరువును పరిశీలించారు. అనంతరం విజయమ్మ మాట్లాడుతూ.... ఆకస్మికంగా కురిసిన వర్షంతో భారీ వరద నీరు చేరి చెన్నంపల్లి చెరువు ప్రమాద స్థాయికి నిండిందన్నారు. వరద నీరు ఇంకా అధికంగా చేరితే చెన్నంపల్లి చెరువు కింది గ్రామాలైన పంగవాండ్లపల్లి, తొట్టిగారిపల్లి, బోవిల్ల వారి పల్లి, ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైతే గ్రామ సచివాలయాలను, ఇతర ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసి ప్రజలను అందులోకి తరలించాలని ప్రజలకు కావాల్సిన నిత్యవసర వస్తువులు అత్యవసర సేవలు ఎస్.బి.వి.ఆర్ ట్రస్టు నుండి అందిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సన్నువారి పల్లి బొగ్గేరు దగ్గర రాకపోకలకు బ్రేక్....

**తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్.**



**మర్రిపాడు అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాను దాటికి మండల వ్యాప్తంగా గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని సన్నువారిపల్లి బ్రిడ్జి రాకపోకల అంతరాయం ఏర్పడిందని స్థానిక తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గేరు బ్రిడ్జి కి ఇరువైపులా ట్రాక్టర్ ట్రాలి అడ్డంగా ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితిలో ప్రయాణాలు చేయాలనుకొనే వారు మర్రిపాడు మీదుగా వెళ్లే వారు సరిహద్దు తిరిగి బాట, కృష్ణాపురం మీదుగా వెళ్లాలని, ఏపీలిగుంట మీదుగా మర్రిపాడు రావాలనే వారు కృష్ణాపురం మీదుగా సరిహద్దు తిరిగి రావాలని తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

# ప్రజల భద్రత కోసం తుఫాన్ కారణంగా భారీ వర్షాలు ప్రభావిత జిల్లాల్లో రహదారులపై ఆంక్షలు.....







జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల

**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు, మోంతా తుఫాన్ కారణంగా భారీ వర్షాల ప్రభావిత జిల్లాల్లోని జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను, తేది.28.10.2025 న రాత్రి 7 గంటల నుండి నిలుపుదల చేయడం జరుగుతుంది. ప్రజల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కొన్ని అత్యవసర చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి. ఈ నిబంధనలు ఈ రోజు రాత్రి 7:00 గంటల నుండి అమలులోకి వస్తాయి. అన్ని జాతీయ రహదారులు మరియు రాష్ట్ర హైవేల్లో ప్రైవేటు మరియు వాణిజ్య వాహనాల ప్రయాణం పూర్తిగా నిషేధించబడుతుంది. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో వాహనాలు నిలుపుదల చేసుకోవలసిందిగా విజ్ఞప్తి. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చెయ్యొద్దు.. ఈ నియమాలు ఎవరి వ్యక్తిగత అసౌకర్యం కోసం కాకుండా, ప్రజల భద్రత కోసం మాత్రమే విధించబడినవి. ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత ఈ నిబంధనలు ఉపసంహరించబడతాయి. ఈ సమయంలో ప్రజలు అలోచించి, సహకరిస్తారని ఆశిస్తున్నాం. వాతావరణ శాఖ ఇచ్చే హెచ్చరికలను, పోలీసు సూచనలను, ఆదేశాలను తప్పకుండా పాటించమని, పోలీసులకు సహకరించమని, అవసరమైన సహాయం కోసం వెనుకాడకుండా తక్షణం సంప్రదించమని విజ్ఞప్తి చేస్తున్నాం. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైనప్పుడు లేదా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు, 247 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వెంటనే డయల్- 112 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్స్ 9392903413, 9440796383, 9440796370 లకు సమాచారం తెలపాలని సూచించారు.

# ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలలను కొనసాగించే జీవో నెంబర్: 509 రద్దు చేయాలి

బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి




**ఏమ్మిగనూరు అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్షిప్( పేరుతో ప్రైవేటీకరణ చేస్తే కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పుదని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య తెలిపారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2021 సంవత్సరంలో ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో శాతం నిధులతో60 రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలోను రాష్ట్రంలో ఏర్పాటు చేసి అందులో ఐదు కళాశాలలో ప్రారంభమై తరగతులు జరుగుతుండగా మరో రెండు కళాశాలలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న, మరో 10 కళాశాలలను 30% నుండి 70% వరకు పనులు పూర్తయినవి అలాంటి కళాశాలలను, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ పేరుతో ప్రైవేటీకరణ చేసి విద్య,వైద్యం మరింత ఖరీదుగా చేస్తున్నారని వారు తెలిపారు.భారత రాజ్యాంగం పేదలకు విద్య వైద్యం ఉపాధి అందుబాటులో ఉండాలని చెప్తున్నా ఆ ఆచరణను తుంగలో తొక్కి పేదలకు వైద్య, వైద్యాన్ని దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ పేరిట వైద్య సీట్లను సీట్లు అమ్ముకుంటే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా పీపీపీ పేరుతో వైద్య కళాశాలలు అమ్ముకుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ విరమించి ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య కళాశాలలు కొనసాగే విధంగా చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో మున్సిపల్ సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు అంగన్వాడి ఆశా ఉద్యోగులు పెద్ద ఎత్తున తమ హక్కుల కోసం కూటమి ప్రభుత్వంపై పోరాటం కొనసాగించడానికి సిద్ధమవుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు పిపిపి విధానాన్ని స్వస్తి పలికి వైద్య కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, సిపిఐ నాయకులు శ్రీరాములు రాజీవ్,వీరేష్,విజయేంద్ర, నరసింహులు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కేసులలో ముద్దాయిలైన నా భర్త సెపుద్దీన్ వారి అన్న ను సస్పెండ్ చేయాలీ





**ఆళ్లగడ్డ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్** నన్ను నమ్మించి మోసం చేయడమే కాకుండా నాపై దాడిచేసి రెండు ఎస్సీ ఎస్టీ కేసులలో ముద్దాయిలుగా ఉన్నా నా భర్త సెప్ఫుదిన్ అలాగే బావ అబ్దుల్ సుభాన్ లను వెంటనే సస్పెండ్ చేయాలని సెపుద్దీన్ భార్య చిటికెల అరుణ కుమారి డిమాండ్ చేశారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణం లోని నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం కు ఆమె, మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం నాయకులు, మహిళా నాయకురాలు లతో కలిసి పూలమాలవేసి, వినతి పత్రం సమర్పించి, ఆమె పెళ్లి ఫోటోలతో నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ నినాదం మత సామరస్యం, భారతీయ సమాజంలో ఐక్యతకు ప్రతీక అన్నారు. పవిత్రమైన ముస్లిం మతంలో పుట్టి దళిత మహిళ అయినా నన్ను ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకుని సెపుద్దిన్ నన్ను మోసం చేశాడన్నారు. నా జీవితం నాశనం చేయడమే కాక మరో ముస్లిం అమ్మాయిని రెండో వివాహం చేసుకోవాలని ప్రయత్నించేస్తుడన్నారు. నా భర్త సెపుద్దీన్ ను వారి కుటుంబ సభ్యులను 5 పూటల నమాజ్ చేసే పవిత్రమైన ముస్లిం మత పెద్దలు దీనిని గమనించి వీరిని పవిత్రమైన కురాన్ కు ముస్లిం లకు మచ్చ తెస్తున్న వీరిని ముస్లిం మత పెద్దలు వెలివేయాలని చీరచాచి వేడుకుంటున్నానని కోరారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నాకు మోసం చేసిన సెపుద్దీన్, వారి అన్న అబ్దుల్ సుబాన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు సుధాకర్, మహిళా నాయకురాలులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కంట్రోల్ రూమ్ పరిశీలన

మొంథా తుఫాన్ నేపథ్యంలో 24 గంటల అత్యవసర సేవలకు పోలీసులు సిద్ధం



**బాపట్ల అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుఫాన్ దృష్ట్యా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ మంగళవారం పరిశీలించారు. కంట్రోల్ రూమ్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో తక్షణ స్పందన కోసం ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఇది 24 గంటలూ రెండు షిఫ్టుల్లో పనిచేస్తుందని చెప్పారు. పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి మెడికల్, ఐసిడిఎస్ వంటి శాఖలతో సమన్వయంగా సేవలు అందిస్తామని పేర్కొన్నారు.రియల్ టైం గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర డిజిపి, ఐజి స్థాయికి సమాచారం పంపబడుతోందని తెలిపారు. జిల్లాలోని మూడు సబ్‌డివిజన్‌లతో పాటు సూర్యలంక, నిజాంపట్నం ప్రాంతాల్లో కూడా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించేందుకు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పోలీస్ సహాయం కోసం వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్లకు కాల్ చేయవచ్చని ఎస్పీ తెలిపారు.అత్యవసర నంబర్లు:జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ (24ఐ7) 8333813228.అత్యవసర హెల్ప్‌లైన్: 112.సబ్‌డివిజన్‌ల కంట్రోల్ రూమ్‌లు చీరాల: డీఎస్పీ ఎం.డి. మోయిన్ 9121102140, వి. నాగశ్రీను - 9121104793 బాపట్ల: డీఎస్పీ జి. రామాంజనేయులు 9440796165, ఎం. విజయ్ కుమార్ 8978777298.రేపల్లె: డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు 8333813225, పి. రవి ప్రసాద్ 9032030919. సూర్యలంక కంట్రోల్ రూమ్: 9392914737.నిజాంపట్నం కంట్రోల్ రూమ్: 9392914739.ఎస్‌బి1 ఇన్‌స్పెక్టర్: జి. నారాయణ 8333813224 ఎస్‌బి2 ఇన్‌స్పెక్టర్: ఎం. రాంబాబు - 8978777261

## ఇర్లపాడు దళితవాడలో కూరగాయలు పంపిణీ..

తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్...



**మర్రిపాడు అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** మెంథ తుపాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మా ఇర్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని దళితవాడ ప్రజలకు జీవనోపాధికి అవసరమైన కూరగాయలు అయ్యప్ప స్వాములు వారి సహకారంతో తాసిల్దార్ అనిల్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామ నారాయణరెడ్డిఆదేశాల మేరకు ఆత్మకూర్ ఏఎంసీ చైర్మన్ జనార్దన్ నాయుడు సూచనలతో దళిత వాడ లో కూరగాయలు ఇవ్వడం జరిగిందన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన టిడిపి నాయకులు....



**వరికుంటపాడు అక్టోబర్28 (ప్రజాజ్యోతి ప్రతినిధి )** మొంథా తీవ్ర తుఫాన్ కారణంగా గ్రామాలలో గుడిసెల్లో ఉన్నటువంటి గిరిజనులను సురక్షితమైన ప్రాంతాలకు తీసుకొని వచ్చి వారికి అన్ని ఏర్పాట్లు చేసినటువంటి తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్, ఎస్సై రఘునాథ్, వీఆర్వో లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ లు సేవలు అభినందనీయమని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, మాజీ సర్పంచ్ ఆంద్రా బాల గురువారెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంద్రా అమరేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు సూచనల మేరకు పునరావాస కేంద్రాన్ని టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర తుఫాన్ కారణంగా గ్రామాలలో గుడిసెల్లో ఉన్నటువంటి గిరిజనులను సురక్షితమైన ప్రాంతాలకు తీసుకొని వచ్చి వారికి అన్ని ఏర్పాట్లు చేసినటువంటి మండల అధికారుల సేవలు అభినందనీయమన్నారు.వరికుంటపాడు మండలం లో గుడిసెల్లో ఉన్నటువంటి గిరిజనులను సురక్షితమైన ప్రాంతాలకు తరలించేందుకు ఎటువంటి అవసరం వచ్చినా తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సొసైటీ డైరెక్టర్ ఆవుల రమణయ్య, చంచల బొజ్జయ్య, తదితరులు ఉన్నారు.

## పైనంపాడు గ్రామపంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

తెలుగుదేశం పార్టీ పంచాయతీ గ్రామ కమిటీ కార్యదర్శి బోయని బొంజు బాబు సూచన.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 28 . ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పైనంపాడు పంచాయతీ పరిధి 13. గ్రామాలగిరిజన ప్రజలు ఈనెల 30.వ తేదీ వరకు చాలా అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో పంచాయతీ ప్రజలుఈ విషయం గమనించాలని తెలుగుదేశం పార్టీ పైనంపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి బోయని బొంజు బాబు ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసి సూచించారు. ప్రభుత్వం తుఫాన్ హెచ్చరికలు చేస్తున్న సూచనలు ప్రజలు తప్పక పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రయాణాలు చేయరాదని ఇప్పటికే గిరిజన గ్రామాలలో పంట నష్టం జరిగిందని అయినా అన్నారు.

## మొంథా తుఫాను ప్రభావం ఎంత ఉన్నా నియోజవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండండి:

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు



**జి.కొండూరు:(అక్టోబర్ 28 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...మొంథా తుఫాను ప్రభావం వల్ల మైలవరం నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే... ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మైలవరం నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఇంటి నివాసాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఇంటి లోపల కరెంటు ఉపయోగించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే అవసరం తప్పితే బయటకు రావద్దని చెట్ల శిధిలావస్థలకు చేరిన ఇంటి నివాసాల్లో ఉండకూడదని వేములకొండ వెంకటేశ్వరరావు తెలిపారు.మంగళవారం రాత్రి 10:30 సమయంలో మొంథా తుఫాను కాకినాడ తీరం దాటే పరిస్థితి ఉందని వాతావరణ శాఖ అధికారులు సూచించారు కావున... ఒకవేళ తీరం దాటిన...రెండు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉంది, కాబట్టి నియోజవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. మొంథా తుఫాను ప్రభావం వలన ఎవరికైనా... ఏదైనా ఆపద జరిగితే వెంటనే మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకురావాలని వేములకొండ వెంకటేశ్వరావు తెలిపారు.ఇప్పటికే మైలవరం నియోజవర్గ ప్రజలను శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com